APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 07 - 06- 2025 | సంపుటి : 15 | సంచిక : 302 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



నాలాలపై హైడ్రా నజర్

2 లో..



కాంగ్రెస్‌పై అవినీతి ఆరోపణలు కేటీఆర్‌కు నోటీసులు

2 లో..

# బనకచర్లపై సుప్రీంకోర్టుకెళ్తాం


- అబద్ధాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు
- ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
- కేంద్రంతో పోరాటం చేయకుండా సైలెంట్ అయిన బిజెపి
- ఉద్యోగులకు డిఎ చెల్లింపుపై కెబినెట్‌లో ఇంతగా చర్చలా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు



**సిద్ధిపేట- నీలగిరివార్త :**

అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్‌రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు చేశారు. 6 గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు.గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని, దీనికి కేబినెట్‌లో 5 గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ

మిగతా 2వ పేజీలో..



# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

- చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా
- రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
- ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
- శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు

**శ్రీనగర్ :**

ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు.శుక్రవారం ప్రధానమంత్రి జమ్ముకశ్మీర్‌లో పర్యటించారు. అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండాఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై

మిగతా 2వ పేజీలో..



## నీట్ వాయిదా

- ఆగస్ట్ 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ
- వాయిదాను అంగీకరించిన సుప్రీం

**న్యూఢిల్లీ :**
నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15న జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3న నిర్వహించేందుకు అనుమతిచ్చింది.

2 లో..




## కిస్తీలు కుదింపు!

- కీలక వడ్డీరేట్లు మళ్లీ తగ్గిస్తూ ఆర్బీఐ సంచలన నిర్ణయం
- రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు
- గృహ, వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీలు.. ఇఎంఐలు

**ముంబై :** ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. మరోసారి వడ్డీ రేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6శాతం నుంచి 5.50శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5శాతం తగ్గనున్నాయి.

2 లో..



## జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

- కెనడా ప్రధాని మార్క్ కార్నే మోడీకి ఫోన్
- కలసి పనిచేద్దామని ఇరు దేశాల నేతల నిర్ణయం

జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్‌లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.

2 లో..

# బిఆర్ఎస్ కాదు.. అది డిఆర్ఎస్

- అదో దెయ్యాల రాజ్య సమితి
- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత
- యాదగిరిగుట్ట పర్యటనలో సిఎం రేవంత్ విమర్శలు



**భువనగిరి - నీలగిరివార్త :**

పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆపార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమి కొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణ

మిగతా 2వ పేజీలో..

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి



- తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు
- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే
- కెబినెట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కెసిఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని, తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉందేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ గురించి ఇంజనీర్లు చూసుకోవాలని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే

మిగతా 2వ పేజీలో..

# మీనాక్షి ఇన్ చార్జ్!

- కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు
- నేతల మధ్య విభేదాలపై ప్రధాన దృష్టి
- పది రోజులుగా నేతలతో వరుస సమీక్షలు
- ఉమ్మడి జిల్లాలకు అబ్జర్వర్స్ నియామకం
- త్వరలో నియోజకవర్గ నేతలతో భేటీకి ప్లాన్
- సీఎం రేవంత్‌తో మేడమ్ సుదీర్ఘంగా చర్చలు



**చెన్నూరి అన్వేషి- (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యం.అటు బీఆర్ఎస్ లో చోటు చేసుకుంటున్న పరిణామాలతో సీఎం రేవంత్ దూకుడు పెంచారు. రాజకీయంగా కీలక నిర్ణయాల కు సిద్దం అవుతున్నారు. మంత్రివర్గ విస్తరణ టీపీసీసీ కార్యవర్గం పైన ఏఐసీసీ అధినాయకత్వం వచ్చే వారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. స్థానిక సంస్థల నిర్వహణ పైనా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో సీఎం రేవంత్ నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కీలక అంశాల పైన చర్చ జరిగింది. గత పది రోజులుగా పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వ హించారు. పార్టీ నేతల అభిప్రాయాలను సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్ చర్చించారు. పార్లమెంట్ నియోజక వర్గాలకు,అలాగే అసెంబ్లీకి సంబంధించి నేతలతో ఉమ్మడి జిల్లాలకు కొంతమందిని అబ్జర్వర్స్‌ను నియమించారు. వారందరితో వరుసగా పది రోజులపాటు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ విషయాల పైన ఇద్దరు నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమీక్షల వేళ పార్టీ కేడర్ నుంచి వచ్చిన ఫిర్యాదులు ప్రస్తావించిన అంశాల పైన చర్చించి రోడ్ మ్యాప్ ఫిక్స్ చేసినట్లు సమాచారం. పార్టీలో కొన్ని నియోజకవర్గాల్లో ఆధిపత్య పోరుకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు, నియోజక వర్గాల్లో నేతలు సోషల్ మీడియాలో బలహీనంగా ఉన్నారని, చాలా మందికి సోషల్ మీడియాపై అవగాహన లేదని గుర్తించినట్లు మీనాక్షి వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న

మిగతా 2వ పేజీలో..

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

- ఆర్థిక వనరుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు
- త్వరగా అటవీ,పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం
- ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి :**

త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ



ప్రతిపాదనలు పంపించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ- విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో

మిగతా 2వ పేజీలో..

# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

- ఆమోదయోగ్యం కాదంటూ కేంద్రానికి లేఖలు
- తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు. ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే ఎంతవరకైనా పోరాడుతాం. తెలంగాణ నీటిహక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని

మిగతా 2వ పేజీలో..





## ఎన్‌కౌంటర్‌లో మైలారపు ఆడెల్లు మృతి

**నీలగిరి వార్త ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**

ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్ లో మావోయిస్టు కీలక నేత మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందారు. డి.ఆర్.జి, కోబ్రా, సి.ఆర్.పీ.ఎఫ్ స్టేట్ పోలీస్ బలగాలు సర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్, అలియాస్ క్రాంతి, అలియాస్ నర్సన్న, అలియాస్ సలీం మృతి చెందగా ఘటనా స్థలంలో ఏకే-47, పేలుడు పదార్థాలను భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతుడు అడెల్లు అలియాస్ భాస్కర్ మోస్ట్ వాంటెడ్ నక్సల్ గా ఆ రాష్ట్రంలో రూ.25లక్షల రివార్డు ఉన్నట్లు పోలీస్ ఉన్నత అధికారులు ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామానికి చెందిన

మిగతా 2వ పేజీలో..

# జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

- కెనడా ప్రధాని మార్క్ కార్నే మోదీకి ఫోన్
- కలిసి పనిచేద్దామని ఇరు దేశాల నేతల నిర్ణయం

**న్యూఢిల్లీ :** జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్‌లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. కెనడాలోని ఆల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జీ7 సదస్సు జరుగనుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన్ను అభినందించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. భారత్, కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలన్న మోదీ.. పరస్పర ఆసక్తులను గౌరవించుకుంటూ పని చేస్తామన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. 51వ జీ-7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు. ఇటీవలి వరకు ఆహ్వానం అందలేదు. అయితే హాజరు కావడం లేదని పిఎంవో తెలిపింది. తాజా ఆహ్వానంతో ప్రధాని వెళతారా లేదా అన్నది తెలియాల్సిఉంది.

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి

డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు– చేశామన్నారు. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు– సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు–.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు– ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ దయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. కృష్ణా – గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ – వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్ధ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారు లకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులి–టె–న్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు.

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ– ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె–క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు– విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి

పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. ప్రధాని మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకింతం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు–కోగలదు. ఈ ప్రాంతం భూకంపం జోన్ 5లో ఉంది. ఇంజనీర్లు అత్యంత అద్భుతంగా ప్రణాళికలు వేసి ఈ బ్రిడ్జిని నిర్మించారు. గంటకు 260 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీచినా ఈ వంతెనకు ఏం కాదు. బలమైన గాలులు తట్టుకునే విధంగా నిర్మించారు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి విజయవంతంగా ముగించారు. శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి.

# దశాబ్దాలు గడుస్తున్న పట్టించుకోని సింగరేణి అధికారులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో 75ఏళ్ల వయసులో సైకిల్ పై తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరించే మాజీ సింగరేణి కార్మికుడు దాసు జోన్‌జయకర్ పట్టణ ప్రజలకు, మాజీ సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు సుపరిచితం. పొట్ట కూటి కోసం ఆంధ్రా నుంచి వలస వచ్చి 1978లో మందమర్రి ఏరియాలోని కేకే5 గనిలో అపాయింట్మెంట్ అయిన దాసు జోన్‌జయకర్ 2013లో ఉద్యోగ విరమణ వరకు పూర్తికాలం అదే గనిలో విధులు నిర్వహించి ప్రస్తుతం 8 వేల రూపాయల పెన్షన్‌తో చిన్న ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. ఉద్యోగ విరమణ జరిగి దశాబ్దం గడవడం రెండు దశాబ్దాల క్రితం నుండి తన సమస్య పరిష్కరించాలని చెప్పులరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకున్న నాథుడే లేడని నీలగిరివార్తతో తన గోడు వెళ్లబోసుకున్నారు. 2000 సంవత్సరంలో దాసు మొదటి భార్య ఎలిజబెత్ రాణి (ప్రేమ కుమారి అనారోగ్యంతో మృతి చెందటం 2001లో శాంతా మేరీ విజయ కుమారిని రెండోవ వివాహం చేసుకున్నారు. 2001లో మృతి చెందిన ఎలిజబెత్ రాణి (ప్రేమ కుమారి మరణ ధృవీకరణ పత్రాలు మరో వివాహం చేసుకున్న పత్రాలు కేకే5 గని అధికారులకు 2001లో అందజేశే పరంపర అప్పుడే ప్రారంభైంది. 2013లో దాసు జోన్ జయకర్ ఉద్యోగ విరమణ వరకు ఎల్.టి.సి లీవ్ లు రెండోవ భార్య పేరు మీద తీసుకోవడం జరిగిందనీ 2013 నుండి ప్రతి




సంవత్సరం పెన్షన్ కోసం లైవ్ సర్టిఫికెట్ కాగితాలు అధికారులు అందజేయడం అందులో శాంత మేరీ విజయ కుమారి పేరుతో సహా ఇవ్వడం ఆనవాయితీగా మారిందనీ తెలిపారు. తను పూర్తి కాలం భూ గర్భ గనిలో విధులు నిర్వహించడంతో తీవ్రమైన అనారోగ్యం సమస్యలతో ఉన్నట్లు మాజీ కార్మికుల కోసం సింగరేణి ప్రవేశపెట్టిన సి.పి.ఆర్. ఏం.ఎస్ కంట్రీబ్యూటరీ పోస్ట్ రిటైర్డ్ ఎంప్లాయ్ మేడి క్యాడర్ స్కీమ్ కోసం తను ధరఖాస్తు చేసుకోవాలన్న పేరు మార్పు చేర్పులు లేకపోవడంతో



అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఏడు పదుల వయసులో తమ దంపతులు అనారోగ్యంతో ఉన్నారని తనకేమైన జరిగితే వచ్చే పెన్షన్ డబ్బుల కూడా తన భార్యకు వచ్చే అవకాశం లేకుండా పోతుందనీ తన సమస్య పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యని చేతులు జోడించి వేడుకుంటున్నారు. అయితే ఈ సమస్య పై స్థానిక గని అధికారులు మాట్లాడుతూ జోన్ జయకర్ సమస్య నిజమే అని సమస్య కార్పొరేట్ స్థాయిలో మాత్రమే పరిష్కారం జరుగుతుందనీ తెలిపారు.

# బనకచర్లపై సుప్రీంకోర్టుకెళ్తాం

మొదటి పేజీ తరువాయి

కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణానది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటీ అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టు–బడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. లేఖలు రాసి చేతులు దులుపుకుంటన్నారు. అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దాం పదండి. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టు–కొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది మీరు, బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజేపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాద్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

- ఆగస్ట్ 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ
- వాయిదాను అంగీకరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరఫున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు పరీక్ష ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మీషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది. వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవా లని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కు ర్యాంకు నిర్దరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

# కీలక వడ్డీరేట్లు మళ్లీ తగ్గించిన నిర్ణయం

- రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు
- గృహ, వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీలు..ఇంఎంఐలు

**ముంబై :** ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతం తగ్గనున్నాయి. అలాగే బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా ఉంది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెపోరేటు మరో 75 బేసిస్ పాయింట్ల తగ్గింపు జరిగే అవకాశం ఉంటుంది. దీంతో రెపో రేటు 5.0నుంచి 5.25కు చేరుకోవచ్చు. దీనివల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి వీలుంటుంది. వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాదిలో వరుసగా ఇది మూడోసారి అని చెప్పాలి. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గించారు. తాజాగా మళ్లీ వడ్డీ రేట్లు తగ్గించడం ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి రుణాలు తీసుకున్న వారందరికీ ఇది శుభవార్త అనే చెప్పాలి. నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పిందనే అనుకోవాలి. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు– తగ్గించి మరింత ఊరట కల్పించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది. ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు– ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటు–తో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఉదాహరణకు ఈఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ.43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్‌బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ. 40,280కి తగ్గనుంది. అంటే నెలకు దాదాపు రూ.3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ.7.12లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది. ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్‌బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ.14.78 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేస్తారనే దానిపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటుపై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటుంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి.

# బిఆర్ఎస్ కాదు.. అది డిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

కాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్ట లోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డం పడినా మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదా వరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు.

# ఎన్‌కౌంటర్‌లో మైలారపు ఆడెల్లు మృతి

మొదటి పేజీ తరువాయి

అడెల్లు ఇంటర్ చదువు తర్వాత వ్యవసాయం చేస్తూ 1994లో ఉద్యమంలో చేరి మొదట బోథ్ దళంలో ఆర్గనైజర్ గా సుమారు మూడు నెలల పాటు కొనసాగారు. 1995లో చంద్రన్న అలియాస్ పుల్లూరి ప్రసాద్ నేతృత్వంలో చెన్నూరు దళంలో ఉంటూ ప్రస్తుత మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని మామిడిగట్టు గ్రామంలో మావోయిస్టు కొరియర్ నెపంతో అప్పటి పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. సంవత్సరంన్నర పాటు జైలు జీవితం గడపటం బెల్ పై విడుదల అనంతరం పూర్తి కాలం ఉద్యమంలోకి వెళ్ళి సింగపూర్ దళం, డి.వై కమాండర్, డి.సి.ఎం, మంగి దళాలకు బాధ్యతలు వహించారు. దేవాపూర్ ప్రాంతంలో అలాగే కరోనా మహమ్మారి విలయతాండవం చేసిన కాలంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కడంభ వంటి ప్రాంతాల్లో అడెల్లు పలుమార్లు పోలీసులకు చిక్కినట్టే చిక్కి తప్పించుకోవడం జరిగింది. మాజీ డీజీపీ మహేంద్ర రెడ్డి నేతృత్వంలో వారం రోజుల పాటు వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో హెలికాప్టర్ లచే పెద్ద ఎత్తున పోలీసులు సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం తెలిసిందే. 2022 డిసెంబర్ నెలలో ఛత్తీస్ గఢ్ లో దమ్రాంచలోని టెకమేట అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ లో నిర్మల్ జిల్లా కడ్డం పెద్దూర్ మండలం లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన కాంతి లింగవ్వ అలియాస్ అనిత మృతి చెందటం అనంతరం అడెల్లు భార్య లింగవ్వగా వెలుగులోకి రావడం తెలిసిందే. మోస్ట్ వాంటెడ్ నక్సల్ మైలారపు అడెల్లు మృతితో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చర్చకు తెరలేచింది.

# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

మొదటి పేజీ తరువాయి

ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ–ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ–ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

# మీనాక్షి ఇన్ చార్జ్!

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాలకు సంబంధించి వివరాలు తెలియవని, వాటిపై వారికి అవగాహన లేకపోవవడంతో జనాలకు వివరించలేకపోతున్నారని మీనాక్షికి ఫిర్యాదులు అందాయి. ఈ విషయాలను సీరియస్‌గా పరిగణించి అవసరమైన కార్యాచరణ ఖరారు చేయాలని ఇరువురు నేతలు డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని దీనికి చెక్ పెట్టేలా నిర్ణయాలు ఉండాలని నిర్ణయించారు. త్వరలోనే పార్టీ నియోజకవర్గ నేతల భేటీలు నిర్వహించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25 వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు జారీ చేసింది.

# నాలాల ఆక్రమణపై స్పెషల్ డ్రైవ్: హైడ్రా

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని నాలాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలను కూల్చివేత లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. నాలాలను ఆక్రమించిన వారిని వదలబోమన్నారు. వచ్చే 4 నెలల పాటు ఈ అంశంపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేయనున్నట్లు– తెలిపారు. నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని.. పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 7-6-2025





## వితంతు మహిళలకు పెన్షన్‌లు మంజూరు చెయ్యాలి

### బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు

**అల్లూరి జిల్లా,నీలగిరి వార్త ప్రతినిధి**



2022 సంవత్సరంలో తమ భర్తలను కోల్పోయిన గిరిజన మహిళలకు వింతంతు పెన్షన్‌లు మంజూరు చెయ్యాలనీ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు పేర్కొన్నారు, శనివారం పాడేరులో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో అయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో భర్తలను కోల్పోయిన గిరిజన మహిళలు 2022 లో మరణ ధ్రువ పత్రాలు వంటివి సకాలంలో చేసుకోలేక వితంతు పెన్షన్ల కు దరఖాస్తు చేసుకోలేదనీ అన్నారు, ప్రస్తుతం వారు వితంతు పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని సచివాలయాలకు వెళ్తే 2023లో భర్తలను కోల్పోయిన వారికే మాత్రమే పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకోవటం అవుతుందనీ సచివాలయం సిబ్బంది, మండల అధికారులు తెలిపిన ఘటనలు బాధిత వితంతు మహిళలు తమ దృష్టికి తీసుకొని వచ్చారని అయన తెలిపారు, ఆర్థిక సమస్యలతో బ్రతుకు బారాన్ని వారు మోయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, కావున సంబంధిత శాఖ అధికారులు 2022లో మరణించిన వ్యక్తుల మహిళలకు పెన్షన్‌లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు, వెబ్సైటు లో 2023 సం వత్సరంలో భర్తలు మరణించిన" మహిళలకు పెన్షన్‌ల మంజూరుకు అవకాశం కల్పించి, 2022 లో భర్తలు మరణించిన వింతంతువులకు అవకాశం కల్పించక అల్లూరి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది బాధితులు సచివాలయాలు, మండల పరిషత్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని వాపోయారు,జిల్లా కలెక్టర్,డీఆర్డీఏ పీడీ స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి బాధిత వితంతు మహిళలకు పెన్షన్‌లు మంజురు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఎలాంటి జంతువధ లేకుండా మంచి వాతావరణంలో పండుగ జరుపుకోవాలి: తహసీల్దార్ చిరంజీవి

**మార్కాపురం నీలగిరి వార్త జూన్ 6 ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున :**



మండల తహసీల్దార్ చిరంజీవి శుక్రవారం మార్కాపురం మండల ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే జంతు సంరక్షణ చట్టం, 1960 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాల ప్రకారం రాష్ట్రంలో ఈ జంతువుల వధపై నిషేధం ఉందని ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ చట్టాలను గౌరవించి, వీటిని వధించరాదని కోరారు. క్షేత్రస్థాయిలో రెవిన్యూ సిబ్బందికి ఈ పాటికే ఆదేశాలు చేసాము. కావున అందరూ బక్రీద్ పండుగను ఎలాంటి జంతు వధ లేకుండా మంచి వాతావరణంలో జరుపుకోవాలని మార్కాపురం తహసీల్దర్ కె.చిరంజీవి తెలిపారు.

## అయినవిల్లి తాసిల్దార్ పై హత్యాయత్నం

**అయినవిల్లి నీలగిరి వార్త ప్రతినిధి**



అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల తహసిల్దార్ సి నాగ లక్ష్మమ్మ పై ఒక వ్యక్తి కత్తితో దాడి చేసి హత్యయత్నానికి పాల్పడ్డాడు. అయినవిల్లి మండలం జోగిరాజు పాలెంకు చెందిన మీసాల సత్య నారాయణ శుక్రవారం మధ్యాహ్నం అయిన విల్లి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి విధి నిర్వహణలో ఉన్న తాసిల్దార్ నాగ లక్ష్మమ్మ పై కత్తితో దాడి కీ పాల్పడగా సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకుని పోలీసులకు సమాచారం అందించారు. నాగ లక్ష్మమ్మ స్వల్ప గాయాలతో బయటపడగా నిందితుడిని అయినవిల్లి ఎస్ఐ శ్రీహరికోటి శాస్త్రి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## రైస్ మిల్లులపై రెవెన్యూ మెరుపు దాడి

### భారీ ఎత్తున పిడిఎఫ్ బియ్యం స్వాధీనం




**ఆనందపురం నీలగిరి వార్త ప్రతినిధి**

భీమునిపట్నం ఆర్డీవో సంగీత్ మాధుర్ ఆదేశాల మేరకు వారితో కలసి ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామం లో గల శ్రీ సాయి రైస్ అండ్ ఫ్లోర్ మిల్ మరియు శ్రీ బాలాజీ మోడరన్ రైసు మిల్లుపై స్థానిక రెవిన్యూ సిబ్బంది ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. ఈ తనిఖీలలో చాలా పెద్ద మొత్తములో ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమం గా నిల్వవుంచి వాటిని మరలా పాలిషింగ్ చేసి అక్రమం గా బ్లాక్ మార్కెట్ లో తరలించినట్లు గుర్తించారు. సదరు అక్రమం గా నిల్వ ఉంచిన బియ్యం సీజ్ చేసి తగు చర్యల కొరకు జాయింట్ కలెక్టర్ విశాఖపట్నం వారికి నివేదిక పంపడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా ఆనందపురం మండల తహసీల్దార్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ బాలాజీ మోడరన్ రైస్ మిల్లు 50వేల ఎనిమిది వందల కిలోలు, శ్రీ సాయి రైస్ అండ్ ఫ్లోర్ మిల్ లో 31, 668 కిలోల పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అంతేగాక బియ్యాన్ని తరలించిన లైలాండ్ లారీ, ఒక ఆటో, మహేంద్ర బొలెరో లగేజ్ క్యారియర్ వ్యాన్ లను కూడా స్వాధీన పరచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటికే పలుమార్లు పట్టుబడినప్పటికీ ఆ మిల్లులను శాశ్వతంగా సీజ్ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. మరి దీనికి అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జంకె

**మార్కాపురం నీలగిరి వార్త జూన్ 6 ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున :**



త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులకు నెల్లూరు జిల్లా పార్లమెంటు నియోజక వర్గ పరిశీలకులు మరియు ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కొరకు ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశాన్ని బక్రీద్ మనకు అందిస్తుందని తెలిపారు. అలాగే తమకు ఉన్న దాంట్లో నుండి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఆ అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి ఆకాంక్షించారు.

## మాధవరాయుడుపాలెం అశోకుడు "అన్నందేవుల చంటి"

### రోడ్ల పక్కన మొక్కల నాటించారు

### పంచాయతీకి శాశ్వత ఆదాయం సమకూర్చారు

**నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో**

ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకోని ఈ రోజుల్లో పంచాయతీ సర్పంచ్‌గా కొనసాగుతూ రాజ్యాంగ బద్ధంగా పంచాయతీకి ఆదాయం సమకూరుస్తూ, పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలిచారు ఆ సర్పంచ్. పచ్చదనం పెంపొందించేందుకు నాడు అశోకుడు చెట్లు నాటిస్తే నేడు పచ్చదనంతో పాటు పంచాయతీకి ఆదాయం సమకూర్చేలా ఈ కలియుగ అశోకుడు కృషి చేశారు. చిన్నప్పుడు బడిలో ఈ పాఠాలు చదువుకున్నవే. అయితే ఇలాంటి అశోకుడుతూర్పుగోదావరి జిల్లా కడియం మండలం మాధవ రాయుడుపాలెంలో ఒకరు ఉన్నారు. ఆయన పేరు అన్నందేవుల వీర వెంకట సత్యనారాయణ(చంటి).ఆ ఊరి ప్రెసిడెంట్. 2001లో దారిపొడవన మామిడి, కొబ్బరి మొక్కలు నాటారు. ఇప్పుడు అవి పెరిగి ఫల సాయం ఇస్తూ పంచాయతీకి శాశ్వత ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. అంతేకాదు ఈ మండు టెండల్లో వేసవి తాపాన్ని తగ్గించి చక్కటి నీడనిస్తున్నాయి. దీంతో ఈ సర్పంచ్ చంటి ఆనందానికి అవధులు లేవు. అప్పుడెప్పుడో సర్పంచ్ అయితే ఇప్పుడు మాజీ సర్పంచ్ అనాలనే కదా మీ అనుమానం. అప్పుడూ ఇప్పుడూ ఆయనే ఆ ఊరికి సర్పంచ్. ఈయన సర్పంచ్ పదవి గురించి చివర్లో చెప్పుకుందాం.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో...**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాతికేళ్ల క్రితమే ఈ పచ్చదనం కోసం పాటుపడుతుండేవారు.పచ్చదనానికి మొక్కలు పెంచాలని ఆయన ఇచ్చిన పిలుపును అందుకుని సర్పంచ్ చంటి ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2001లో సర్పంచ్ చంటి భార్య విజయ కడియం మండల పరిషత్ అధ్యక్షులుగా గెలిచారు. మండలమంతా పచ్చదనం నింపాలని ఈయన ప్రయత్నించారు. మిగిలిన వాళ్ళు ఎలా ఉన్నా తన ఊరిలో ముందుగా మొక్కలు నాటి చూపించాలి కదా అదే చేశారు ఆయన. కాలువ రోడ్డు నుంచి గ్రామం వరకు గల సుమారు కిలోమీటన్నర ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా 320 మామిడి మొక్కలు పెంచాలని తీర్మానించారు.అలాగే ఆ ఊరి నుంచి మురమండ వెళ్ళే రోడ్డులో రెండు వందల కొబ్బరి మొక్కలు నాటించారు. చంటి పట్టుదలకు అప్పటి జిల్లా కలెక్టర్ సతీష్ చంద్ర, రాజమండ్రి సబ్ కలెక్టర్ బొర్రా వెంకటేశం తోడయ్యారు. ఈయనకు పూర్తి సహాయ సహకారాలు అందించారు.

**కూలీలకు బియ్యం ఇచ్చి మొక్కలు పెంచారు**



పనికి ఆహారం పథకంలో ఈ మొక్కల పోషణకు బియ్యం ఇచ్చి కూలీలను పెట్టారు. అలాగే సిమెంట్ తో ట్రీ గార్డ్స్ తయారీ కూడా పనికి ఆహారం పథకం లోనే ఏర్పాటు చేశారు.అయితే తమ చేను పక్కన మొక్కలు వేయడం కుదరదని కొందరు రైతులు వేసిన మొక్కలను పీకేయడం..అక్కడ మళ్ళీ నాటడం జరిగేది. వీటికి తోడు అప్పట్లో పాడి పరిశ్రమ విపరీతంగా ఉండటంతో ఆవులు, గేదెలను గ్రామం నుండి ఈరోడ్డు మీదుగా కాలువ వద్దకు తోలికెళ్లేవారు. ఆ సమయంలో ఆ పశువులు కూడా ఈ మొక్కలను పాడు చేసేవి. అయినప్పటికీ ఏమాత్రం నిరుత్సాహం చెందకుండా ఈ మొక్కలు పెంపకంపై మొక్కవోని దీక్షతో మళ్ళీ మళ్ళీ మొక్కలు నాటితూ సర్పంచ్ చంటి పోరాడి బతికించారు. అవి గత కొన్ని సంవత్సరాలుగా ఫలసాయం అందిస్తూ పంచాయతీకి ఆదాయాన్నిసమకూరుస్తున్నాయి. ఏటా సుమారు నాలుగైదు లక్ష రూపాయలు కాపును బట్టి ఈ మామిడి కొబ్బరి,చెట్లు ద్వారా ఆదాయం వస్తుంది. ఏ గ్రామం బాగుపడాలన్నా ఆ పంచాయతీకి శాశ్వత ఆదాయాలు ముఖ్యం. అలాగే పచ్చదనం కూడా పర్యావరణానికి ఎంతో దోహదపడుతుంది.ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఇదే ఆశయంతో పంచాయతీల అభివృద్ధికి దృష్టి పెడుతున్నారు. అలాంటిది పాతికేళ్ల క్రితమే ఈ చంటి చేపట్టిన ప్రయత్నం ఫలించడం విశేషం.

**మొక్కలు నాటడం కాదు సంరక్షణ కూడా ముఖ్యం**

మొక్కల నాటడం అనేది ఈ గ్రామంలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రతి ఏటా చేపడుతారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు సైతం ఈ మొక్కలు నాటుతారు. ఫోటోలు తీయించుకుంటారు.అంతే ఆ తర్వాత ఆ మొక్క బతికిందా.. చచ్చిందా అనేది ఎవరూ పట్టించుకోరు.సంరక్షణ లేక నాటిన ప్రభుత్వ మొక్కల్లో పది శాతం కూడా ప్రాణం పోసుకుని జీవిస్తున్న సంఘటన లేవని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే సర్పంచ్ చంటి చేసిన ప్రయత్నం ఎన్నో పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పవచ్చు. అయితే



ఇది అందరి సర్పంచ్‌లకు సాధ్యమవుతుందా అంటే కష్టమనే చెప్పాలి. సర్పంచ్‌గా రాటు తేలిపోయిన చంటి ఈ మొక్కలను చెట్లుగా మార్చగలిగారు.దీనికి ఎంతో కష్టపడ్డారు.అందుకే ఎప్పుడూ ఆఊరికి ఆయనే సర్పంచ్ గా గెలుస్తున్నారు.

**1988 నుంచి సర్పంచ్‌గా చంటి**

ఒకసారి సర్పంచ్ అయితే మళ్లీ వార్డ్ మెంబర్ గా గెలుస్తామన్న గ్యారంటీ లేని రోజులివి.ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచినంత సులభంగా పల్లెల్లో పంచాయతీ సర్పంచ్ అవ్వడం ఈరోజుల్లో చాలా కష్టం. అలాంటిది 1988 నుంచి చంటి చేపట్టిన సర్పంచ్ పదవులు రాష్ట్రంలో ఎవరూ చేపట్టి ఉండరని చెప్పవచ్చు. 1988 తర్వాత 1995లో తొలిసారిగా మండల పరిషత్తు ఎంపీటీసీ వ్యవస్థ కు ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఆయన ఆ ఊరిలో ఎంపీటీసీగా గెలిచారు. అదే సంవత్సరం పంచాయతీ ఎన్నికలు జరిగాయి. దీంతో చంటి భార్య విజయ సర్పంచ్ గా పోటీ చేయించి గెలిపించారు. 2001 లో చంటి మళ్లీ సర్పంచ్ గా గెలిస్తే ఆయన భార్య విజయ ఎంపీటీసీగా గెలిచి మండల అధ్యక్ష పదవి చేపట్టారు. ఇక 2006లో బీసీ మహిళకు సర్పంచ్ పదవి కేటాయిస్తే చంటి ఇంట్లో పనిచేసే పనిమనిషిని సర్పంచ్ గా గెలిపించారు.ఆయన అప్పుడు ఎంపిటీసిగా గెలిచారు. అయితే 2013లో ఎస్సీ మహిళకు ఈ సర్పంచ్ పదవి రిజర్వ్ అయింది.అప్పుడు చంటి ఏమరుపాటుగా ఉండటంతో ఎదురు దెబ్బ తగిలింది. ఆ ఎన్నికల్లో ఓటమి తప్పలేదు.ఆ తర్వాత సంవత్సరం అంటే 2014లో జరిగిన రెండు మహిళా ఎంపీటీసీ పదవులను మాత్రం చంటి వర్గీలను గెలిపించుకున్నారు. ఆ తర్వాత 2021లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా గ్రామస్తులు అంత వత్తిడి తెచ్చి సర్పంచిగా గెలిపించారు. సుదీర్ఘ కాలంగా ఇలా సర్పంచ్‌గా కొనసాగడం అంటే ఆసామాషీ విషయం కాదు. అది అన్నందేవుల చంటికే సాధ్యమని కడియం మండలంలోనే కాదు గోదావరి జిల్లాల్లో చెప్పుకోవడం విశేషం.ఇదంతా ఆయన తెలుగుదేశం పార్టీలోనే గెలవడం మరో విశేషం.

## నిస్వార్థ సేవకుడు గోవిందుడు



**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చదువుకున్నాను, ఉద్యోగం వచ్చింది, జీతం వస్తుంది, నా కుటుంబం హాయిగా ఉండాలి అనే నేటి స్వార్థపూరిత సమాజంలో ఆపదలో ఉన్నవారికి తన చేయిని అందిస్తూ తనకు తోచిన సహకారం చేస్తూ ఉదారత చాటుకుంటున్నాడు ఓ ఉపాధ్యాయుడు. ప్రస్తుత సమాజంలో ఉద్యోగం వస్తే చాలు బాధ్యతగా విధులు నిర్వహించేవారు అతి తక్కువ మంది కనిపిస్తారు. విధులకు రావడం విధులు నిర్వహించడం ఇంటికి పోవడం నిత్యం చూస్తుంటాం. ఇంటికి వెళ్లే దారిలో ప్రమాదాలకు గురైన నాకెందుకులే నేను ఇంటికి వెళ్లేందుకు ఆలస్యం అవుతుంది అని భావించే వారే అధికంగా కనిపిస్తున్నా ప్రస్తుత తరుణంలో అంకితభావంతో విధులు నిర్వహించడమే కాకుండా విద్యార్థులకు వారి భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు కృషి చేస్తూ ఖాళీ సమయాల్లో ప్రమాదాల నివారణకు, ఆపదలో ఉన్న వారికి ఆదుకునేందుకు సమయం కేటాయిస్తూ సమాజ సేవకుడిగా దూసుకుపోతున్నారు గోవిందు మాస్టారు. అనకాపల్లి జిల్లాలోని వెంకన్నపాలెం గ్రామానికి చెందిన గోవింద్ మాస్టర్ చీడికాడ మండలంలోని చెట్టుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. విధినిర్మాణ సమయాన్ని తూచా తప్పక పాటిస్తూ ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇదే కాకుండా రహదారులకు రంధ్రాలు పడితే హెచ్చరిక బోర్డులు పెట్టడం, ఇరుకు రోడ్లకు ఉన్న మదముల వద్ద సున్నాలు వేయడం, తుప్పలు తొలగించడం వంటివి చేయడమే కాకుండా వృద్ధాశ్రమాలు అనాధాశ్రమాలకు వెళ్లి ఆశ్రమాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అదేవిధంగా శుక్రవారం వెంకన్నపాలెం లోని వికలాంగులను, అంధులను కలసి, భోజనాలు పెట్టి వారితో సరదాగ గడిపి , వర్షాకాలంలో అవసరమయ్యే గొడుగులు అందజేసినప్పుడు వారు సంతోషంగా ఒక కుటుంబ సభ్యుని వలే అనుకొని భావోద్వేగానికి గురైన సంఘటన పలువురి మనసు చలించిపోయేలా చేసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు దేవుడు అన్ని ఇచ్చినా సరే ఇంకా ఏదో లోటు ఉందని భాదపడిపోయి ,కృంగిపోయి చాలా మంది విద్యార్థులు లాంటివారు ఎన్నో కారణాలతో ఆత్మహత్యలు చేసుకోవడం చూస్తూఉన్నామని,కాని వీరు అంధులు అయినా సరే ఎంతో కష్టపడి బ్రెయిలీ లిపిద్వారా డిగ్రీలు చేసిన వాళ్ళు కూడా ఉన్నారన్నారు .వాళ్ళందరితో ఈ రోజు ఇలా గడపడం తనకు చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి వారికి సాయం



చేసినప్పుడు , వాళ్ళ కళ్లలో కనిపించే ఆనందం వారు చూపించే స్వచ్ఛమైన ప్రేమ తనకు చాలా సంతృప్తిని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు నిస్వార్థంగా ఎంతో కొంత ఇటువంటి వారికి సహాయం అందించాలని,ముఖ్యంగా పిల్లల చేత ఇటువంటి కార్యక్రమాలు చేయించటం ద్వారా మానవతా విలువలు పెంపొంది, ఒక మంచి పౌరులుగా పిల్లలు తయారవుతారని, ప్రతిఒక్కరూ అనాథలు, వికలాంగుల పట్ల సేవాభావంతో మెలగాలని , తద్వారా ఒక మంచి విలువలతో కూడిన సమాజాన్ని రూపొందించ వచ్చని . ఇలాంటి సేవ చేసే అదృష్టం ఆరోగ్యం ,అవకాశం కల్పించిన భగవంతునికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

## కొట్నపల్లి నల్ల రాయి క్వారీనీ తక్షణమే మూసివేయాలి

### స్పందనలో ఫిర్యాదు చేసిన బాధిత గ్రామాల ప్రజలు



**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొట్న పల్లి గ్రామంలో అక్రమ నల్ల రాయి క్వారీ నిలుపుదల కొరకు శుక్రవారం నాడు స్పందనలో కొట్న పల్లి పంచాయతీ లోగల బాధిత గ్రామాలు ప్రజలు ఫిర్యాదు చేశారు. కొట్నపల్లి పంచాయతీ లో కొట్నపల్లి గ్రామంలో ఎన్ ఎచ్ 516 ఈ రోడ్డు నిర్మాణం కొరకు తేదీ 19-18-2020 నుండి నేటి వరకు నిర్వహిస్తూనే ఉన్నారు. సదరు ప్రారంభం తేదీనాడు రాసుకున్న



గ్రామపంచాయతీ తీర్మానం అడిగితే మా దగ్గర లేదని పంచాయతీ అధికారి అంటున్నారు, 4 ఏళ్ల గడిచిపోయిన కానీ నేటి వరకు ఆపకుండా రోజు రెండు పూటలు బాంబు పేలులతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురి చేస్తు ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి ఉందని దూళి కారణంగా గుండె జబ్బులు పంట పొలాలు నష్టం వస్తుంది బాంబు పేలుళ్ల శబ్దాలకు ముసలి వాళ్లు చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులకి గురి అవుతున్నారు.ఇళ్ళ గృహాలు పగుళ్లు ,బీటలు వస్తున్నాయి, పేలుళ్ల సమయంలో కెమికల్ దుర్వాసనా కారణంగా ఊపిరి పీల్చటానికి కూడా ఇబ్బంది పడుతున్నాము.

మంచినీటి సమస్య కూడా తలెత్తుతుంది , 120 సర్వే నెంబర్ గల అమాయక గిరిజన 13 మంది రైతులు మభ్యపెట్టి టీఎస్సార్ కంపెనీ యాజమాన్యం గడువు పూర్తి అయినాక వేరోక కంపెనీ బినామీ దారుడికి అప్పచెప్పినట్టు మాకు సమాచారం వచ్చిందని క్వారీ నిలుపుదల కొరకు ఎన్నిసార్లు అభ్యర్థించిన అడిగిన ఆఖరికి నిలదీసి అడిగిన ఎటువంటి స్పందన లేదు అయినా గట్టిగా అడిగితే లేదా ప్రశ్నిస్తే గ్రామాల ప్రజా ప్రతినిధులు,విలేకరులు, గ్రామ పెద్దలను పోలీసు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. క్వారికి గడువు పూర్తి అయిన కారణంగా దయచేసి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మా యొక్క ఇబ్బందులకు మరి భవిష్యత్తులో రాబోయే 10 పరిణామాల దృష్ట్యా పునరాలోచన చేసి క్వారీ నీ నిలిపి వేయాలనీ కొట్నపల్లి పంచాయతీ ప్రజలు పిర్యాదు చేశారని మీడియా ద్వారా తెలియజేశారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు / జూన్ 6 :**
విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నియోజకవర్గ పరిధిలో గల దాదాపు 256 ప్రభుత్వ పాఠశాలకు వంట పాత్రలను ఏజెన్సీ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో నమ్మకం ఏర్పడే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.
ఇప్పటికే పాఠశాలకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని,దీనితో పాటు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో దాదాపు 256 పాఠశాలకు వంట పాత్రలను పంపిణీ చేయడం కూడా హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డే, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు అబీబ్ లాల తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన "బడిబాట"

**ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య : కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రమేష్**



**గట్టుపల్ ,నీలగిరి వార్త ప్రతినిధి, మే 6:**
ప్రభుత్వ బడుల్లోనే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గట్టుప్పల్ మండలం వేల్మకన్నె జడ్పిహెచ్ఎస్ స్కూల్లో హెచ్ఎం సుభాష్ చంద్ర, ఉపాధ్యాయులు విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేశారు.కార్యక్రమంలో పాల్గొనీ రమేష్ మాట్లాడారు .రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యతోపాటు విద్యార్థులకు యూనిఫామ్స్ తో పాటు భోజన సదుపాయాన్ని కలిగిస్తూ మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోహెచ్ఎం సుభాష్ చంద్ర ,ఉపాధ్యాయులు మల్లయ్య, లింగయ్య, రాజేశ్వర చారి, సుమ, మల్లేష్, నాయకులు టేకుమట్ల శ్రీరాములు, చైర్మన్ పారిజాత ,అంగన్వాడి టీచర్ వనజ , సంతోష, సంఘ బంధంనాయకురాలు రిజ్వానా, స్వరాజ్యం మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అరోగ్య ఆసుపత్రి ప్రారంభం

**తుర్కయంజాల్ నీలగిరి వార్త , (జూన్ 6) :**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణ కేంద్రం మెయిన్ సమీపంలో లైన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320డి, లైన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఆరోగ్య హాస్పటల్ ను శుక్రవారం రోజున ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి. బాబురావు రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ ఆసుపత్రి సామాజిక స్పృహతో కూడిన ఓ గొప్ప ఆవిష్కరణ అని కొనియాడారు. ప్రజల ఆరోగ్య భద్రతే మిషన్‌గా పనిచేస్తున్న ఈ సంస్థకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వైద్య సేవలలో ఉన్న అంతరాన్ని తగ్గించడానికి ఈ ఆసుపత్రి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ సాయి సతీష్ మాట్లాడుతూ... ఈ హాస్పటల్ 30 పడకల సామర్థ్యంతో, మల్టీ స్పెషాలిటీ సేవలతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు రూపొందించామన్నారు.ఈ ఆసుపత్రిలో ఐసీయూ, 24/7 అత్యవసర వైద్య సేవలు, ఫార్మసీ, మెడికల్ క్యాంపులు, ఉచిత సర్జరీలు, ఉచిత కంటి ఆపరేషన్లు (కాట్రాక్ట్), ఆర్థో, యూరో, జనరల్ సర్జరీలు, అలాగే కిడ్నీ రాళ్ల తొలగింపువంటి శస్త్రచికిత్సలు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంటాయన్నారు. ముఖ్యంగా డయాగ్నస్టిక్ టెస్టులు ఇతర ప్రైవేట్ ల్యాబ్‌ల కంటే తక్కువ ధరల్లో చేయబడతాయన్నారు.ఈ ఆసుపత్రి సామాన్య ప్రజలకు, పేదవారికి ఒక ఆశాజ్యోతి లాంటిదని పేర్కొంటూ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ సాయి సతీష్ తో పాటు షెఫర్డ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ రేవూరి సురేష్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రముఖులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమం అనంతరం ఆసుపత్రి సమీప ప్రాంతాల్లో ఆరోగ్య సేవలపై అవగాహన పెంచే ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

# బక్రీద్ సందర్భంగా నిబంధనలు పాటించి...

**శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి**

**శాంతి సంఘం సమావేశంలో హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్**




**హయత్ నగర్ నీలగిరి వార్త( జూన్ 6 ):**
నేడు బక్రీద్ సందర్భంగా నిర్వహకులు అందరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించి శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం హయత్ నగర్ ఠాణా పరిధిలోని శాంతి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శనివారం బక్రీదు పండుగ సందర్భంగా అందరు శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగా జరుపుకునే విదంగా పోలీసులు చర్యలు తీసుకుంటారని ప్రజలు కూడా పూర్తిగా సహకారం అందించాలని సిఐ పిలుపునిచ్చారు. బక్రీదు సందర్భంగా అవులను వదించడం తరలించడం వంటి చర్యలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకటామని హెచ్చరించారు. సమాజంలోని అన్ని వర్గాల వారు ఒకరి మత విశ్వాసాలను మరొకరు గౌరవిస్తూ తమ తమ పర్వదినాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

# సరూర్‌నగర్ స్టేడియంలో క్రీడాకారులకు అదనపు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వంతో మాట్లాడుతా

**- క్రీడలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది**
**- సమ్మర్ కోచింగ్ ముగింపు వేడుకలలో మధుయాష్కీ గౌడ్**
**- విద్యార్థులకు మెడల్స్ పంపిణి చేసిన మధుయాష్కీ గౌడ్**





**ఎల్బీనగర్ నీలగిరి వార్త (జూన్6):**
అథారిటీ ఆఫ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు శుక్రవారం స్టేడియంలో జరిగాయి. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ గారు హాజరయ్యారు. అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్ ఫుట్బాల్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, బాడ్మింటన్, బాక్సింగ్, స్కేటింగ్ తదితర క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు గారితో కలిసి మధుయాష్కి గారు మెడల్స్ ను అందజేసి అభినందించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రత్యేక బడ్జెట్ను కేటాయించడం జరిగిందని వివరించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని వివరించారు.
సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో అదనపు సదుపాయాలు కల్పనకు ఏం చేస్తానని ముఖ్యమంత్రి గారితో పాటు జిల్లా కలెక్టర్ తోనూ మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోచ్‌ల కొరత ఉందని.. రిటైర్డ్ అయిన వాళ్ళ స్థానంలో కొత్త వారిని నియమించే విషయంలో ప్రభుత్వంతో మాట్లాడుతానని పేర్కొన్నారు.
అంతేకాకుండా సరూర్నగర్ స్టేడియంలో జిమ్ పరికరాల ఏర్పాటు చేయిస్తానన్నారు. యోగా శిక్షకులను ఏర్పాటు చేయిస్తామన్నారు. పది రోజుల్లో స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.స్టేడియం చుట్టూ ప్రహరీ నిర్మించే విషయంపై మెట్రో ఎండి ఎన్. వి. ఎస్. రెడ్డి గారితో మధుయాష్కీ గారు ఈ సందర్భంగా మాట్లాడారు. మధ్యం తరంగా ఆగిపోయిన ప్రహరీని పూర్తిస్థాయిలో నిర్మించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించగా ఎండి గారు కూడా అనుకూలంగా స్పందించి వారి అధికారులను పంపిస్తానని పేర్కొనడం జరిగింది.
కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి , కోచ్ అసోసియేషన్ అధ్యక్షులు దంతి వినోద్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీ జె.రాజశేఖర్ రెడ్డి , కోచ్ లు ఎం.వి ఫణి కిషోర్, స్వర్ణ లత, రవీందర్, సైదులు, సాయి రెడ్డి, సమీరా బేగం, రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ , పాన్యానా జైపాల్ రెడ్డి, నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్ , దాము మహేందర్ యాదవ్, శ్రావణ్ గుప్తా, చెరుకు భవాని, కొండోజు శ్రీనివాస్ , రమాకాంత్, బత్తుల మల్లేష్ గౌడ్ , నాగార్జున రెడ్డి, మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**తాండూరు / జూన్ 6 :**
రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను అదనపు కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్‌లను, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు తెలిపారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తారా సింగ్ , సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ క్రీడాకారులకు మెడల్స్ పంపిణీ

**టిపిసిసి లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్**




**ఎల్బీనగర్ నీలగిరి వార్త( జూన్ 6):**
సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో విద్యార్థులకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా పాల్గొన్న యువ క్రీడాకారులు అందరికీ టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ, అడ్వైజరీ కమిటీ మెంబర్ మధుయాష్టి గౌడ్ గారితో టిపిసిసి లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ రోడ్డు బిక్షపతి గౌడ్ పాల్గొని క్రీడాకారులకు మెడల్స్ అందజేయడం జరిగినది ఈ సందర్భంగా మధుయాష్టి గారు మాట్లాడుతూ క్రీడలలో రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తూ స్టేడియం డెవలప్మెంట్ కొరకు అదేవిధంగా క్రీడలను నైపుణ్యం పెంచుకొనుట కొరకు బడ్జెట్ కేటాయించడం జరిగిందని ఆ బడ్జెట్ను త్వరలోనే విడుదల చేయడం జరుగుతుందని ఈ సౌకర్యాన్ని కోచులు మరియు క్రీడాకారులు ఉపయోగించుకొని భవిష్యత్తులో అత్యుత్తమ క్రీడాకారులు ఎదగాలని కోరినారు ఈ కార్యక్రమంలో బుడ్డా సత్యనారాయణ హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ, పన్యాల జైపాల్ రెడ్డి, డిస్ఎఓ వెంకటేశ్వరరావు మరియు ఇతర కోచ్ లు సమ్మర్ క్యాంప్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యోగా అవగాహన కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**
అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం యోగ అవగాహన మరియు సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి, టిజివోస్ జిల్లా కార్యదర్శి సాయిరెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ముఖ్యమైన అంశాలపై ప్రసంగించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "నిత్యజీవితంలో యోగాన్ని భాగంగా చేసుకోవాలి. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత కోసం యోగ సాధన తప్పనిసరి. ప్రస్తుతం కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలి, అలాగే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో మరో ముఖ్యాంశంగా, "ఆయుర్ చైతన్యం ఆయుర్వేద మరియు పంచకర్మ వైద్యశాల" ప్రొప్రైటర్ డాక్టర్ చైతన్య సురేష్ సహకారంతో యోగ శిక్షకులు మరియు యోగ సాధకులకు ప్రత్యేకంగా రూపొందించిన స్పాన్సర్డ్ టి-షర్ట్స్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:
టీఎన్జీవోస్ సహాధ్యక్షులు ఎం. చక్రధర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ గణేష్, టీజీఓఎస్ సంయుక్త కార్యదర్శి నరసింహులు,జిల్లా ఆయుష్ ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, ఆయుష్ వైద్యాధికారులు డా. వెంక టేశ్వర్లు, డా. దేవయ్య, డా. విజయ, డా. చైతన్య, డా. నసీం సుల్తానా, ఆయుష్ పారామెడికల్ సిబ్బంది శ్రీనివాస్, మహమ్మద్ బైగు, కిషోర్,యోగ శిక్షకులు, ఇతర శాఖల అధికారులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా సమితి మరియు టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫేర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**
తెలంగాణ విద్యా సమితి మరియు టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో మన కరీంనగర్ పట్టణంలో జూన్ 8వ తేదీ, ఆదివారం రోజున అస్త్ర కన్వెన్షన్ సెంటర్ , పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఎడ్యుకేషన్ ఫేర్ నిర్వహిస్తున్నాం. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడును.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖ యూనివర్సిటీలు , కాలేజీలు పాల్గొంటున్నాయి విద్యార్థులు నేరుగా వారికి నచ్చిన యూనివర్సిటీ /కాలేజీలో ఇంజనీరింగ్ , మెడిసిన్ మరియు ఇతర కోర్సులలో స్పాట్ అడ్మిషన్ పొందవచ్చును.ఈ సదవకాశాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణా విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తారక్ గౌడ్ మరియు కరీంనగర్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి శ్రీనివాస్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ హాజరవుతున్నారు.

# 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్ప సహకారం





**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
కేంద్రంలో నరేంద్ర మోదీ గారు ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా పాటీమీది, గంగారెడ్డి ఆధ్వర్యంలో గాంధీచౌక్ లోని ఎస్వీఆర్ కంప్యూటర్స్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది 11 సంవత్సరాల మోడీ పాలనలో అభివృద్ధి సంక్షేమ పాలన గురించి చర్చించడం జరిగింది ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలని చర్చించి అనంతరం ఎల్లారెడ్డి పట్టణం కేంద్రం లోని వేణుగోపాల స్వామి ఆలయం లో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి , బాలకిషన్ గారు పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్ , సీనియర్ నాయకులు కాశీనాథ్, పట్టణ మాజీ అధ్యక్షులు కుసులకంటి, సతీష్ మల్లయ్య, సత్యం, శివ, గజానంద్, శ్రీను,రమేష్,బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కుచులకంటి,శంకర్ ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షులు పండరి, మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంకు ఆదాయం మీద ఉంచిన చిత్తశుద్ధి కోడెల సంరక్షణ మీద ఉంచకపోవడం బాధాకరమన్నారు

**బీజేపీ రాష్ట్ర నాయకులు పట్టణ ప్రతాప రామకృష్ణ**





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ నేతృత్వంలో తిప్పాపురం దేవస్థానం గోశాల పరిశీలించి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం కు ఆదాయం మీద ఉంచిన చిత్తశుద్ధి కొల్లగల సంరక్షణ మీద ఉంచకపోవడం బాధాకరమన్నారు ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే హృదయ వికారంగా కోలాగలు నిత్యం చనిపోవడం వాటికి దానా కూడా సరిగ్గా పెట్టకపోవడం చిన్న కోలాగలు పెద్ద కోలాగలను కలిపి ఒకే షెడ్ లో ఉంచడం వలన ఇబ్బందులకు గురై మృత్యువాత పడుతున్నాయని మండిపడ్డారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం పది రోజుల్లో పరిస్థితుల్ని పూర్తిగా చక్కదిద్దకపోతే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు వారి వెంట రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు ఉన్నారు.

# అభినందనలు తెలియజేసి సన్మానించిన ఆర్టీసీ ఎండి సజ్జనర్

**దేవరకొండ ఆర్టీసీ డిపో సిఐ పడాల సైదులుకు సన్మానం**

**స్వీపర్ అందుగుల ముత్తమ్మ ను సన్మానించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో సిబ్బంది ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు, నిజాయితీ, మానవత్వంతో విధులు నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఈనెల 2న దేవరకొండ బస్ స్టేషన్ లో ఏపీ రాష్ట్రం మాచర్ల కు చెందిన ఓ ప్రయాణికుడు రూ.30 వేల విలువైన మొబైల్ పోగొట్టుకున్నాడు. బస్ స్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న అందుగుల ముత్తమ్మకు దొరకగా డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకుంది. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ స్వీపర్ అందుగుల ముత్తమ్మను, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు ను ప్రత్యేకంగా బస్సు భవన్‌కు పిలిపించుకొని శాలువాతో సత్కరించి బహుమతి అందజేశారు. కండక్టర్లు, డ్రైవర్లు, కంట్రోలర్లు, ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరూ నిజాయితీగా వ్యవహరిస్తున్నందుకు ఎండీ సజ్జనార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. విధుల పట్ల క్రమశిక్షణతో పాటు సిబ్బందికి మానవత్వం, నిజాయితీ, సేవా భావం కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు డిపోలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. డిపో పరిధిలో పలువురు ప్రయాణికులు తమ విలువైన ల్యాప్టాప్, నగలు, నగదు, బ్యాగులు, మొబైల్స్, ఇతర వస్తువులు పోగొట్టుకున్న వెంటనే బాధితుల సమాచారం మేరకు విచారణ జరిపి బాధితులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదంతా సిబ్బంది అందిస్తున్న నిజాయితీ సేవలతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలే కాకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తూ డిపోకు మంచి పేరు తెస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ దేవరకొండ డిపోను రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలని సిబ్బందికి సూచించారు.

# భార్గవ్ సెక్యూరిటీ సిస్టం ప్రారంభం

**సీసీ కెమెరాల ద్వారానే భద్రత**

**మీనాక్షి ప్లాజాలో సెక్యూరిటీ సిస్టం షాపును ప్రారంభించిన పట్టణ ప్రముఖులు**

**సీసీ కెమెరాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలి**

**రోడ్డు ప్రమాదాలు ,దొంగతనాలు ,చైన్ స్నాచర్స్ ,ఆస్తి , ప్రాణ నష్టానికి సీసీ కెమెరాలు దోహదం**



దేవరకొండ నీలగిరి వార్త

సీసీ కెమెరాల ద్వారా భద్రతతో పాటు ఆస్తి ప్రాణ నష్టంతో పాటు దొంగతనాలు రోడ్డు ప్రమాదాలు చైన్ స్నాచర్స్ జరిగినప్పుడు గుర్తించడానికి అవకాశం ఉంటుందని భార్గవ్ సెక్యూరిటీ సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ కె. భార్గవ్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ రోడ్ లో గల మీనాక్షి ప్లాజాలో షాప్ నెంబర్ 55 లో భార్గవ్ సెక్యూరిటీ సిస్టం సీసీ కెమెరాల షాపును పట్టణానికి చెందిన ప్రముఖులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా కాలానికి అనుగుణంగా భద్రతను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఒక్క సిసి కెమెరా 100 పోలీసులతో సమానమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చైన్ స్నాచర్స్ , గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యాపార అభివృద్ధి మరింత సాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొలుకులపల్లి రామన్,కొలుకులపల్లి కళ్యాణ్, మరియు దేవరకొండ మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ కౌన్సిలర్స్ హనుమంతు వెంకటేష్ గౌడ్ ,వి. దేవేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్ల ప్రభాకర్ రెడ్డి, (పి పి ఆర్) దేవరకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వైయస్ కరుణాకర్,ఎన్ ఎన్ చారి, కట్టకొమ్ముతాండ మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ ,ఎస్పైలు నారాయణరెడ్డి ,రవ్వ కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక టెక్నాలజీతో ఇంటి నిర్మాణం చేయాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఇల్లు నిర్మించేటప్పుడు నూతన టెక్నాలజీ, ఆధునిక డిజైన్‌లు తప్పనిసరి అవుతున్నాయని, ప్రజలు ఇప్పుడు హైదరాబాదుకు వెళ్లకుండానే సూర్యాపేటలోనే నాణ్యమైన ఆర్కిటెక్చర్ సేవలు పొందగలరని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన మాజీ కౌన్సిలర్ గుణగంటి వంశీ స్థాపించిన వంశీ బిల్డింగ్ డిజైనర్స్ అండ్ ప్లానర్స్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాల్లో నూతన ఆవిష్కరణలు మొదలైన తరుణంలో సౌందర్యంతో పాటు టెక్నాలజీ సమ్మేళనంతో కూడిన డిజైన్‌లు ఇప్పుడు జిల్లా కేంద్రంలో అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇల్లు నిర్మించాలంటే అందులో సాంకేతికత, ఆధునికత, ఆకర్షణ కలగాలంటే ఆర్కిటెక్ డిజైన్స్ తప్పనిసరిగా హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే స్థానికంగానే నాణ్యమైన డిజైన్లు, ప్లాన్లు లభించనున్నాయని ఇది పట్టణ అభివృద్ధిలో ఒక భాగంగా కొనసాగుతుందని వివరించారు. పట్టణ వాసులు నూతన ఆర్కిటెక్ డిజైన్లు, ప్లాన్లు పొందే వీలుగా పట్టణంలో షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఇంటి నిర్మాణాల్లో నూతన ఆవిష్కరణలు అవసరమని, ఈ దిశగా ఆర్కిటెక్చర్ డిజైన్స్ కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు.పట్టణ అభివృద్ధికి గుణగంటి వంశీ గతంలో కౌన్సిలర్‌గా సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, మాజీ కౌన్సిలర్లు గుణగంటి రాములు, యం.డి. షఫీ ఉల్లా, గండూరి రమేష్, కట్కూరి కార్తీక్, ఆరే సురేష్ రెడ్డి, గుణగంటి సతీష్, పలువురు ఆర్కిటెక్టు పాల్గొన్నారు.



**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించాలి**

**సకల సౌకర్యాలు నిష్ణాతులైన ఉపాధ్యాయులు**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్య**

**గొట్టిముక్కల గ్రామంలో బడి బాట విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు**

**గ్రామ ప్రజలు తల్లిదండ్రులు**

**మన ఊరు మనబడి బడిబాట**

# గొట్టిముక్కల గ్రామంలో బడిబాట



దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన ఉచిత పుస్తకాలు యూనిఫామ్స్ తో పాటు భోజనాన్ని అందిస్తూ మెరుగైన విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని గొట్టిముక్కల ప్రధానోపాధ్యాయురాలు కోట సరిత అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఎంపీయుపిఎస్ గొట్టిముక్కలలో గ్రామ సభ, ర్యాలీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోట సరిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఉచిత యూనిఫాం, పుస్తకాలు,పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ పాఠశాల మౌలిక వసతులు , అనుభవజ్ఞులైనా ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన చేస్తుంది. కావున బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి గ్రామం లో ప్రభుత్వ బడిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మా ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ సాయిలమ్మ , గ్రామ మాజీ సర్పంచ్ కడారి అయ్యన్న ,గ్రామ మాజీ ఉప సర్పంచ్ లింగయ్య , గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్, పాఠశాల ఉపాధ్యాయుడు రమావత్ బాలాజీ , అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మ, ఏఎన్ఎం చంద్రకళ, యువజన సంఘ నాయకులు, సైదులు, శ్రీశైలం, చాట్ల రమేష్, సమ భావన సంఘం సభ్యులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు గ్రామ ఇతర పెద్దలతో పాటు ధనమ్మ , శాంతి, తదితరులు పాల్గొన్నారు.

# గోగువారిగూడెంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

**ప్రభుత్వ బడి ముద్దు- ప్రవేట్ బడి వద్దు**

**అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన**

**ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు**

**ఇంగ్లీష్ మీడియంలో బోధన :**

**ప్రధానోపాధ్యాయులు కోటియా నాయక్**





నీలగిరి వార్త / జూన్ 6/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం ప్రాథమిక పాఠశాల నందు బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా బడి బాటకు సంబంధించి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోటియా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే మన ఊరిలోనే మన బడిలోనే అనుభవంహరత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు.మెరుగైన సౌకర్యాలు ఉన్నాయి.మనబడిలో నెలనెలా ఫీజు లేదు.ఉచితంగా విద్యను అందిస్తున్నాము. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్ పంపిణీ, సులభమైన పద్ధతిలో టిఎల్ఎం ద్వారా గుణాత్మకమైన బోధన. ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, ఉచిత మధ్యాహ్న భోజనం, రాగి జావా, గుడ్లతో ఆహార పంపిణీ, విశాలమైన గదులు ఆటస్థలం చక్కటి వాతావరణం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, విద్యార్థులు గురుకుల సీటు సాధించడం ప్రత్యేక శ్రద్ధ, ఇవన్నీ మన ఊరు మన బడిలోనే ఉన్నాయని ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేట్ పాఠశాల వద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి జగదీష్, ఏ ఈ ఓ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్ చారి, కవిత, అంగన్వాడి టీచర్లు, ఝాన్సీ రాణి, మల్లేశ్వరి, గ్రామ పెద్దలు సంక్రాంతి లక్ష్మారావు, సంక్రాంతి శ్రీనివాసరావు, మైలపల్లి వెంకటేశ్వర్లు, ఊట్ల వెంకన్న, ఆశా వర్కర్ ధైద శకుంతల, స్వాతి, తదితరులు పాల్గొ నారు.

# ఎన్వీటికి ఘన సన్మానం



దేవరకొండ నీలగిరి వార్త

ఎస్బిఐ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గా నియమింపబడ్డ ఎన్వీటి కి కి ఆఫీసర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆంజనేయ ప్రసాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ శాండిల్య, యు ఎఫ్ బి యు కన్వీనర్, ఎస్బిఐ ఎస్ సి బి సి ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ చంద్ర శేఖర్, ఎస్ టి, ఎస్ సి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు భార్గవ్, సూర్యం కలసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమస్త ప్రాణికోటికి జీవనాధారం ప్రాణవాయువు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సృష్టిలోని ప్రతి ప్రాణికి ప్రాణవాయువు అవసరమని అందుకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని లేనట్లయితే మానవ మనుగడకు ప్రమాదం అని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ మిరియాల సుధాకర్ పిలుపునిచ్చారు. విశ్రాంత ఉత్తమ ఉపాధ్యాయులు యాజమాన్య కమిటీ ఉపాధ్యక్షులు గుండా రమేష్ 66వ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యా నిలయం ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త వెంపటి పురుషోత్తం ప్రతి విద్యార్థి తన జన్మదినం సందర్భంగా ప్రత్యేక పరిస్థితులలో పాఠశాలలలో మొక్కలు నాటాలని వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బికమల్ల కృష్ణ, వంగవీటి రమేష్, ఓరుగంటి సంతోష్, యాజమాన్య సభ్యులు గట్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# అమ్మ మాట- అంగన్వాడి బడిబాట కార్యక్రమం

**ఆటపాటల విద్యా అంగన్వాడి విద్యా**

**అంగన్వాడికి రండి- ఆరోగ్యంగా ఉండండి:**

**సూపర్వైజర్ పరిమి రజిని**



నీలగిరి వార్త/ జూన్ 6/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి మండలం బుగ్గ బాయ్ గూడెం అంగన్వాడి పరిధిలో గ్రామపంచాయతీ నందు అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమము, గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ తల్లులకు పిల్లల గురించి మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలని ప్రైమరీ స్కూల్లో చేర్పించాలని తెలియజేసినారు పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తారని ఎల్కేజీ, యూకేజీ పాఠాలు చెబుతారని తల్లులకు తెలియజేయడం జరిగింది. పిల్లలకు మంచి పోషక ఆహారము అందించి ప్రతిరోజు గుడ్డు, భోజనము, స్నాక్స్ ఇస్తామని తల్లులకు తెలియజేయడం జరిగింది. ఈ బడిబాట కార్యక్రమంలో 2 ప్లస్ నుంచి 5 ఇయర్స్ వరకు పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లులకు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో , పంచాయతీ సెక్రటరీ సబితా ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శారద, టీచర్ రజిత, అంగన్వాడీ టీచర్ రోజా ,ఆశా వర్కర్ లక్ష్మి ,సంఘ బంధం అధ్యక్షురాలు చంద్రకళ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

# ఉచిత ఆంబులెన్స్‌ను ప్రారంభించిన సినీ హీరో మంచు విష్ణు

**ఉచిత అంబులెన్స్ సద్వినియోగం చేసుకోవాలి**

**క్రైస్తవ జన సమితి జాతీయ అధ్యక్షుడు**

**మాసారం ప్రేమ్ కుమార్**






దేవరకొండ నీలగిరి వార్త

అత్యవసరమైనటువంటి సమయంలో వైద్యం అందించేందుకు అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని మా అసోసియేషన్ అధ్యక్షులు మంచు విష్ణు అన్నారు. క్రైస్తవ జన సమితి జాతీయ అధ్యక్షుడు మాసారం ప్రేమ్ కుమార్ దేవరకొండ ప్రాంతానికి ఉచిత అంబులెన్స్ కావాలని కోరారు. వెంటనే స్పందించిన మంచు విష్ణు మోహన్ బాబు యూనివర్సిటీ ఆధ్వర్యంలో అంబులెన్స్ అందించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచు విష్ణు ను ఆయనతోపాటు శివ బాలాజీని, మాసారం ప్రేమ్ కుమార్ ఘనంగా శాలువాతో సన్మానించే ఈ కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొండూరు శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, కృష్ణ పర్, ఐడి సోలోమాన్ రాజ్ , రివరెండ్ డాక్టర్ కోనేరు ప్రభు ప్రసాద్, అమృతం, ఐ డి ప్రసన్నకుమార్, డిడబ్ల్యూ అలెగ్జాండర్ , బెజవాడ రవికుమార్ ,ఐడి జాన్సన్, మొరాకిత్ పాస్టర్ వర్కర్స్ ఫెలోషిప్ దేవరకొండ నియోజకవర్గం ఏమినెట్ పాస్టర్స్ లీడర్స్ ఫెలోషిప్ ,ముత్యాల రవి కుమార్, గుండాల వెంకట్ యాదవ్, సన్నీ ,కిషన్, నిరంజన్, ఇలియాస్, తౌఫిక్ ,దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

# మర్రి చెట్టు తండాలో బడిబాట



దేవరకొండ నీలగిరి వార్త

మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం శుక్రవారం దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మర్రిచెట్టుతండమాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని కావున విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, బలరాం కార్యదర్శి కీర్తి. అంగన్వాడీ టీచర్ కమల. ఆయా చావలి. గ్రామస్తులు దేశ్య నాయక్, బిచ్య, చంద్రు, పాండు, హరిసింగ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాల భవన్ వేసవి శిక్షణ ముగింపు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

అదనపు విద్యలను ఆర్జించడం వల్ల చిన్నారుల భవిష్యత్తో ప్రయోజనం చేకూరుతుందని బాల్ భవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు డా.రామ్మూర్తి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా బాల్ భవన్ సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా స్టూడెంట్స్ పలు ప్రదర్శనలు చేసి అతిథుల మెప్పు పొందారు. గాత్ర సంగీతం, వాయిద్యం , కుట్లు అల్లికలు, చిత్రలేఖనం నృత్యం వీటితోపాటు మెడిటేషన్ , సైన్స్ ప్రయోగాలు శిక్షణ పొంది ముగింపు కార్యక్రమం లో ప్రదర్శనలో ఏర్పాటు చేయగా అతిథులు అభినందించారు. డా.రామ్మూర్తి మాట్లాడుతూ బాల్ భవన్ లో ఇంతటి నైపుణ్యాలు అందుబాటులో ఉన్నాయని అందరూ గమనించి శిక్షణ పొందాలని అన్నారు, వేస్ట్ టు బెస్ట్ గా తయారు చేసిన క్రాఫ్ట్ అద్భుతంగా ఉన్నాయని,డ్రాయింగ్‌లు క్రియేటివిటీగా సందేశాత్మకంగా ఉన్నాయని కొనియాడారు .అనంతరం హమీద్ ఖాన్ మాట్లాడుతూ నృత్య సంగీత వాయిద్య పోటీల ప్రదర్శన అద్భుతంగా ఉందని అభినందించారు. వేసవిలో మాత్రమే కాకుండా ఏడాది పాటు అందుబాటులో శిక్షణలు ఉన్నాయని చిన్నారులు కాస్త సమయం కేటాయించి చదువుతో పాటు ఒక్క కళను అయినా నేర్చుకుంటే ఉపాధికి,మెరుగైన భవిష్యత్తుకి ప్రయోజనకరంగా ఉంటుంది అన్నారు. తదుపరి అతిథులచే చిన్నారులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి అభినందించిన అతిథులకు ధన్యవాదములు తెలిపారు. అభివృద్ధి కమిటీ సభ్యులు విశ్రాంత అధ్యాపకులు కవి హమీద్ ఖాన్, అనంతుల జయమ్మ, బాల్ భవన్ పూర్వ విద్యార్థి వెంపటి రాము, బాల్ భవన్ పేరెంట్స్ కమిటీ వెన్న కవిత రెడ్డి, కార్టూనిస్టు పల్లె మణి బాబు, బుర్రి వెంకటేశ్వర్లు, మెడిటేషన్ గురువు భీష్మ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఏర్పాటుకి సహకరించిన బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమ, సత్యనారాయణ సింగ్, అనిల్, సాయి, వీరు, పద్మ, పేరెంట్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీ సేవలకు పురస్కారం నీల రవికి మండల పదవి

**కాంగ్రెస్ పార్టీ సేవలకు గుర్తింపు -ఎమ్మెల్యే మదన్మోహన్ అభినందనీయ నిర్ణయం**

**నీల రవి, ఎల్లారెడ్డి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా విభాగం శుక్రవారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో, నీల రవిని ఎల్లారెడ్డి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమించినట్లు తెలియజేసింది. ఇప్పటి వరకు ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో పార్టీకి సంబంధించిన సామాజిక మాధ్యమ కార్యాచరణలో నీల రవి చూపిన నిబద్ధత, కృషిని గుర్తించిన ఎమ్మెల్యే మదన్మోహన్ ఆయనను ఈ బాధ్యతకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నీల రవి స్పందిస్తూ, ఇన్నాళ్లుగా పట్టణ స్థాయిలో పని చేసిన మమ్మల్ని గుర్తించి మండల కోఆర్డినేటర్ పదవికి నియమించినందుకు ఎమ్మెల్యే మదన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తను ముందుకు తీసుకెళ్లే విధంగా నా బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తాను అని తెలిపారు. పార్టీ అభివృద్ధికి నీల రవి సేవలు మరింత ఉపయోగపడతాయని, మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యమ ప్రాచుర్యం మరింత బలోపేతం అవుతుందని స్థానిక నేతలు అభిప్రాయపడుతున్నారు.

## ముస్లిం సమాజానికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు: ఎంపీ రవిచంద్ర



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని, ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని, ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు, నేడు, ఏనాడైనా ఆచరణీయం, అనుసరణీయం అని ప్రేమ శాంతి సహనం దయ, కరుణ, సత్యం గురించి ఉద్బోధించారని చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని మైనారిటీల సంక్షేమం అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రార్థనా స్థలాల మరమ్మతులు ఆధునీకరణకునిధులు అందించారని, పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ముస్లిం మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పారన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00,116 రూపాయల చొప్పున సాయమందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు. విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించే యువతకు 20లక్షల చొప్పున ఉచితంగా అందజేశారన్నారు. ఈ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

## దాతలను సన్మానించిన శ్రీధనమైసమ్మ ఆలయ అధ్యక్షుడు బాబు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
జూన్ 6 నగరంలోని 34వ డివిజన్ శివనగర్ మెట్ల బావి శ్రీ ధన మైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతలను సన్మానించారు. ఈనెల 2న శ్రీ ధన మైసమ్మ ద్వితీయ వార్షికోత్సవం, గణపతి నాగేంద్ర స్వామి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవం కు సహకరించిన దాతలను శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తోట బాబన్న కమిటీ ఘనంగా కండువాతో సన్మానించి శ్రీ ధన మైసమ్మ అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాబన్న మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణము ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. శివనగర్ మెట్ల బావి శ్రీ ధనమైసమ్మ అమ్మవారు భక్తుల కొంగుబంగారమై విరాజుల్లుతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.

**త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ.**

**అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

## నక్సలైట్లు ఆయుధాలు వదలాలి శాంతిని నెలకొల్పాలి

**ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**



హనుమకొండ నీలగిరి వార్త.
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో నక్సలైట్లు ఆయుధాలు వదలని శాంతిని నెలకొల్పాలని నయీమ్ నగర్ పెద్ద మోరి నుండి కేయూ క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ నక్సలైట్లు హింసను ప్రేరేపించే చర్యలు చేస్తున్నారు వారు ఇంకా ఈ దేశానికి స్వాతంత్రం రాలేదంటూ ఒక బూటకపు సిద్ధాంతంతో రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేవలం గన్నుతోనే రాజ్యాధికారం వస్తుందంటూ అమాయకమైన ప్రజలను విద్యార్థులను అడవుల బాట పట్టించి ఈ దేశం తిండి తింటూ ఈ దేశం నీరు తాగుతూ పరాయి దేశపు వత్తాసు పలికే ఈ నక్సలైట్లు ఎంతో ప్రమాదకరం అడవిలో ఉండే గిరిజన అమాయకమైన బిడ్డలను వీరి తుపాకీ గొట్టాల ద్వారా చనిపోతున్నారు గిరిజన ప్రాంతాలు ఇంకా అభివృద్ధి లేదంటే కేవలం ఈ నరహంతకు నక్సలైట్లు అరాచకాల వల్లే ఈ దేశం కోసం పనిచేసే పోలీసుల మరియు ఆర్మీ సైన్యం పని చేస్తుంది అలాంటి వారిని కూడా మీరు పొట్టన పెట్టుకున్నారు ఎంతోమంది ప్రజా ప్రతినిధులను చంపిన ఘనత ఈ నక్సలైట్లది మాత్రమే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేమే శాంతిని నెలకొల్పుతామంటూ మాట్లాడే వారితో కలిసి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి నీ మంత్రి వర్గంలో ఉన్న శ్రీధర్ బాబు తండ్రి శ్రీ పాద రావుని చంపింది ఎవరు మర్చిపోయావా హయగ్రీవ చారిని ఇలాగా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది ప్రజా ప్రతినిధులు చంపిన ఘనత నక్సలైట్లు కు చెందుతుంది వేలకు పైగా అమాయకమైన ప్రజలను చంపింది ఈ నరహంతక నక్సలైట్ల ఇకనైనా మీ ఆయుధాలను వదిలి శాంతిని నెలకొల్పాలని మేము కోరుకుంటున్నాం ఇకనైనా లొంగిపోయి జనజీవ స్రవంతిలో కలిసి జీవించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యులు ఆరెపల్లి సుజిత్, సిటీ సెక్రెటరీ అరుణ్, జోనల్ ఇంచార్జీ హరి చరణ్, శ్రీనివాస్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా అధిక లాభాలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని చెన్నారావు పేట మండలం అమీన్‌బాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట డివిజన్ రైతులు ఒక నెల వరి పంటను ఆలస్యంగా వేస్తున్నారని, ముందుగా వేయాలని సూచించారు. ముఖ్యంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని, తెగుళ్లు మరియు చీడ పీడలప్రభావం తగ్గించవచ్చని అలాగే ముందుగా వరి కోయవచ్చని వివరించారు. అలాగే సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని అలాగే రసాయన ఎరువులు పురుగు మందుల వినియోగాన్ని తగ్గించాలన్న సూచనలు చేశారు. రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను కూడా చేయాలని, సమగ్ర వ్యవసాయ విధానం ను అనుసరించాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ వివరించారు. రైతుల ఆదాయాన్ని పెంచడమే కాక, వ్యవసాయాన్ని స్థిరీకరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో 1.8 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించబడినదని విషయాన్ని వారు మరోసారి గుర్తు చేశారు. అదేవిధంగా, చిన్న తరహా వ్యవసాయ యంత్రాల వాడకం ద్వారా పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖజాయింట్ డైరెక్టర్, డా. బాలకృష్ణ, మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ క్రింద ఎవరైనా లోన్ తీసుకొని పశువుల పెంపకం చేపట్టాలి అని తెలిపారు. దామోదర్ రెడ్డి, %ాణాూ%, నర్సంపేట, శాస్త్రవేత్తలు డా. రాజు మరియు శతీష్ చంద్ర, స్థానిక మండల రెవిన్యూ అధికారి ఫణికుమార్, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి తో పాటు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలించిన కలెక్టర్అనంతరం చెన్నారావుపేట మండలం అమినాబాద్ లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించి రైతులు అందించిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ నెల 20 వరకు జిల్లాలో వర్ధన్నపేట మినహా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ధరఖాస్తు కోసం వచ్చే వారికి కేంద్రంలో ఏర్పాట్లు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని ఆన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం



హనుమకొండ నీలగిరి వార్త.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రోజు బడిబాట కార్యక్రమం అధికారికంగా జిల్లాలోని పాఠశాల లు ఉన్న అన్ని గ్రామాలలో గ్రామసభ తో ప్రారంభం చేయడం జరిగింది. ఖాజీపేట మండలం మడికొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్య అతిథిగా పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, అంగన్వాడి టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు యువకులు హాజరు అయినా ఈ సమావేశంలో %=జీణ% సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ " బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో ప్రభుత్వం అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు తమ పరిధిలో గల ఆవాస ప్రాంతం లో ప్రతీ ఇంటికి తిరిగి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరించి, ప్రభుత్వ బడి పట్ల తల్లితండ్రులకు విశ్వాసం కల్పించాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల కు కృత్రిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటెలేజెన్సీ ). విధానంలో తరగతి బోధన ఉంటుందని దానికి అనుగుణంగా పాఠాలా రూప కల్పన జరిగిందని వివరించారు. లక్షల రూపాయల వ్యయం తో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఆంగ్ల భాష నైపుణ్యం పెంచడానికి, %చీవీమీ%, గురుకుల, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల తయారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, కృత్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వడం గ్రంధాలయం, ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పారు. నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, మండల విద్యాధికారి మనోజ్ కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ నగర్ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

**మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు.**





వరంగల్ సిటీ నీలగిరి వార్త.
శుక్రవారం రోజున 42వ డివిజన్ లెనిన్ నగర్ లోనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 40 లక్షల రూపాయల కార్పొరేషన్ సాధారణ నిధులతో చేపట్టే పనులకు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి గారితో కలిసి మాజీ ఎమ్మెల్సీ శ్రీ కొండా మురళీధర్ రావు శంకుస్థాపన చేసినారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిర్మించే కమ్యూనిటీ హాల్ కు ఈ 40 లక్షల రూపాయలతో పాటు మొదటి అంతస్తు నిర్మాణానికి అవసరమయ్యే 60 లక్షల రూపాయలు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ లెనిన్ నగర్లో పట్టాలు లేని గుడిసె వాసులకు త్వరలో పట్టాలు ఇప్పిస్తామని కూడా హామీ ఇచ్చినారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో కూడా 42వ డివిజన్ కు ప్రాధాన్యతనిస్తానని అన్నారు. గుండు సుధారాణి మాట్లాడుతూ ఈ లెనిన్ నగర్ ప్రాంతంతో పాటు 42 వ డివిజన్ లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులకు మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు సహకారంతో నిధులను మంజూరు చేస్తామని అన్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణ చందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చందన పూర్ణ చందర్ మాట్లాడుతూ ఇప్పటికే 42వ డివిజన్లో 80% పనులను పూర్తి చేశామని కార్పొరేటర్ కాల పరిమితి ముగిసేలోపు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి నిధులను మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన శ్రీ కొండ మురళీధర్ రావు, గుండు సుధారాణిలకు డివిజన్ ప్రజలందరి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మా జనార్ధన్, డివిజన్ అధ్య క్షులు ఏలుగు సాంబేష%శీ%, లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చింతపట్ల కమలాకర్, గుంటి కుమార్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మజ్జిగ తిరుమల్, మాజీ కార్పొరేటర్లు కత్తెరసాల వేణుగోపాల్, బత్తిని వసుంధర, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, సిద్ధం రాము, 42వ డివిజన్ నాయకులు పోశాల మల్లికార్జున్, పాలకుర్తి సుమన్ గౌడ్, శంకేసి అనిల్, అవునూరి కుమార్, విలాసాగరం శ్రీనివాస్, బండ్ల ప్రవీణ్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, ఆకుల వెంకన్న, లెనిన్ నగర్ అభివృద్ధి సంఘం నాయకులు పూల రాజేందర్, పలకపాటి శ్రీనివాస్, అబ్బోజు రాజు, పలకపాటి సంజీవ్, భీమారం యాదగిరి, గొడుగు సంతోష్, ఎండి రఫీక్, మోర రాకేష్, సిహెచ్ కుమారస్వామి, లక్క రమేష్, రాయబారపు అశోక్, ఇజ్జగిరి రాజయ్య, మిటుకుల శ్రీనివాస్, సంతోష్, కత్తి అశోక్, ఉమ్మడి హైమా, గొడుగు లావణ్య, ఏరనాగుల కవిత లతోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశభక్తికి నూతన రూపు ఇచ్చిన పుట్టినరోజు వేడుకలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణానికి చెందిన కూనవేణి రాజశేఖర్ రచనశ్రీ దంపతుల కుమారుడు శ్రీయన్ రిషిత్ జన్మదిన వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారత్-పాకిస్థాన్ యుద్ధ నేపథ్యాన్ని ప్రతిబింబిస్తూ "ఆపరేషన్ సిందూర్" థీమ్‌తో వేడుకలు నిర్వహించారు. పిల్లల్లో దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించాలనే లక్ష్యంతో భారత వైమానిక దళం యుద్ధ దుస్తులు ధరించి, యుద్ధ విమానం ఆకారంలో తయారు చేసిన కేక్‌తో కార్యక్రమాన్ని నిర్వహించారు వివిధ యుద్ధ దృశ్యాలు జాతీయ గీతాల మధ్య సాగిన వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారుల మధ్య దేశభక్తిని కలగజేసే ఈ వినూత్న ఆలోచనపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. జై హింద్..దేశభక్తికి ఓ పసందైన రూపం పుట్టినరోజు వేడుకల్లో దేశం కోసం గర్వపడే సందేశం..

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఉప్పల



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సరూర్ నగర్ మండలం కొత్త పేట లో గల శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం లో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న %ూజజ% ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ఈ ఆలయ కమిటీ తోట నర్సింహా యాదవ్, వైస్ ప్రెసిడెంట్ తోట కొమురయ్య యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోట మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘానికి పూర్తి సహకారం అందిస్తా

**వరంగల్ జిల్లా నూతన వెలమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వరరావు**



స్టాఫ్ రిపోర్టర్ వరంగల్.
ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా నడిపెల్లి వెంకటేశ్వరరావు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా నాయుడు పెట్రోల్ పంపు నుండి శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు, ప్రహ్లాద రావు సన్మానం చేసి నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కి అతని యొక్క కార్యవర్గ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాష్ రావు మాట్లాడుతూ సభ్యత్వాలు ఎక్కువ మొత్తంలో సేకరించాలని వెలమ సంక్షేమ సంఘానికి ఫంక్షన్ హాల్ లైబ్రరీ ని స్థాపించాలని కోరారు. ఈ విషయంపై వెంకటేశ్వరరావు సానుకూలంగా స్పందించారు.

# 8న తిప్పాపూర్‌లో కోడెల పంపిణీ

**అనారోగ్యం గాయాలపాలైన జీవాలకు మెరుగైన చికిత్స అందించాలి**

**కోడెల కొరకు ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేములవాడ తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఈ నెల 8వ తేదీన ఆదివారం వేములవాడ తిప్పాపూర్‌లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణను పరిశీలించారు. అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్స పై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు వాటి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గోశాల ఆవరణలో పాడైన నిరుపయోగంగా ఉన్న ఎండు గడ్డి మొత్తం తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాలలోని పెద్ద కోడెల ద్వారా గాయాలపాలైన చిన్న కోడెల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రక్తస్రావాన్ని శుభ్రం చేస్తూ అయోడిన్ ఇతర మెడిసిన్లు అందజేయాలని ఆదేశించారు.

**క్రిటికల్ కండిషన్‌లో ఐదు కోడెలు**

గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 కోడెల లో ఐదు జీవాల పరిస్థితి క్రిటికల్ కండిషన్లోహెఉన్నాయని పశు వైద్యాధికారులు తెలిపారు. వాటికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయను న్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో వెబ్సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్‌లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# వేములవాడ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప ఫైనల్ అసెస్మెంట్ టీమ్ సభ్యులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం కాయకల్ప అసెస్మెంట్ టీం సభ్యులు సందర్శించారు. డాక్టర్ సతీష్ అండ్ అస్సెసర్ స్టెల్లా లతో కూడిన టీమ్ సబ్యులు ఎన్ జీ ఓ ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో తనిఖీలు నిర్వహించి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వ్యాధి నివారణ, నిర్ధారణ, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ రక్షణ, ఆసుపత్రి నిర్వహణ వంటి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుతున్న సేవలు, నిర్వహణ పట్ల కాయకల్ప టీమ్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారని, గతంలోనూ ఈ ఆసుపత్రికి మూడుసార్లు కాయకల్ప అవార్డుతో పాటు ఎన్క్వాస్ లో మొదటి స్థానం, లక్ష్యలో మొదటి స్థానంలో నిలిచిందని, ఈ ఏడాది సైతం ఆసుపత్రి మరోసారి కాయకల్ప అవార్డులో మొదటిస్థానంలో నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. వారి వెంట ఆర్.ఎం.ఓ పెరుక తిరుపతి, వైద్యులు నిషాత్ సల్మా, సుభాషిణి సంతోష్ చారి, జిన్నా ప్రణతి రెడ్డి నిక్షిప్త, వర్షిణి ఏ.ఓలు నాగభూషణం నాగరాజులతో పాటు నర్సింగ్ సూపరిండెంట్స్ సుందరి అంజమ్మ, విజయలక్ష్మి ఐ.సి. ఎన్ సిస్టర్ బ్లాస్మా, శానిటేషన్ సూపర్ వైజర్ హరీష్, మహేష్, మరియు శానిటేషన్ సిబ్బంది పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ తదితరులు పాల్గొన్నారు.

# 79 మంది హెూంగార్డులకు కౌన్సిలింగ్ ద్వారా పారదర్శక బదిలీలు

**ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కామారెడ్డి జిల్లాలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఒకే పోలీస్ స్టేషన్ లేదా వివిధ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులకు బదిలీలు చేయడం జరిగింది. సంబంధిత హెూంగార్డుల విల్లింగ్ స్టేషన్లు మరియు వారి సీనియారిటీని, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, కౌన్సిలింగ్ పద్ధతిలో పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హెూంగార్డులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, నిజాయితీ ఉండాలని స్పష్టం చేశారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా, స్వయంగా ఆఫీసులో వచ్చి తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక్కరి తప్పు మొత్తం శాఖపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. అందువల్ల హెూంగార్డులు జాగ్రత్తగా, నీతి మరియు నిజాయితీతో విధులు నిర్వహించి, ప్రజలకు మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు. హెూంగార్డులను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్ వంటి విభాగాల్లో నియమించామని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. తమ కొత్త నియామక ప్రాంతాల్లో హెూంగార్డులు మరింత నిబద్ధతతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐలు నవీన్ కుమార్, కృష్ణ మరియు హెూంగార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ అమలు జరుగుతుందా?

**జనగణనలో కులగణన చేస్తామన్న కేంద్రప్రభుత్వ ప్రకటనతో సందిగ్ధత?**

**ప్రభుత్వనిర్ణయాలతో వారిలో ఒక పక్క ఆనందం మరోపక్క ఆందోళన**

**రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే!**

**రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘాల మనోగతం**







చెన్నూరి అన్వేషి ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

భారతదేశంలో మెజార్టీలుగా ఉన్న బీసీలకు 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో జనగణనతో పాటు కులగణన చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని చూసి ఎన్నో ఏండ్ల కల నెరవేరుతోందని ఆనందపడాలో?తెలంగాణ రాష్ట్రంలో వడ్డించిన విస్తరిలా ముందున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు గ్రహణం పడుతుందని ఆందోళన చెందాలో? అర్థం కావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో వారిలో ఒక పక్క ఆనందం మరో పక్క ఆందోళన ఉంది.తెలంగాణ రాష్ట్రంలో బీసీరిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులకు తెలంగాణ శాసనసభ ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించేందుకు అవకాశం ఉంటుంది. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును సైతం అసెంబ్లీ ఆమోదం తెలిపి పార్లమెంట్‌కు పంపింది.

**జనగణనలో కులగణన చేస్తామన్న కేంద్రప్రభుత్వ ప్రకటనతో సందిగ్ధత?**

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల స్థాయి బీసీ నాయకులు ఆశల పల్లకిలో ఊగుతున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏండ్లుగా బీసీలు డిమాండ్ చేస్తున్నందుకు గానూ జన గణనలో కులగణన చేస్తామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన వల్ల ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమల వుతాయా? జనగణనలో కులగణన పూర్తయ్యే వరకు బీసీలు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆగాల్సిందేనా? అనేది అర్థం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణన పూర్తయ్యే రాష్ట్రం పంపిన ఆ బిల్లును ఆమోదించకపోతే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు గ్రహణం పతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా ముందున్నాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. కానీ 2019లో ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థలలో ఇచ్చే రిజర్వేషన్లను 16 శాతం నుండి 27.21 శాతానికి పెంచింది. అ సమయంలోనే హైకోర్టు వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టాలని ఆదేశించడంతో అప్పటి ప్రభుత్వం ఆఘమేఘాల మీద ఆర్డినెన్స్ జారీ చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదనే సాకుతో బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించి ఎన్నికలు జరిపింది. దీంతో బీసీలు మూడు నాలుగు జడ్పీ చైర్మన్, ఐదు ఆరు మునిసిపాలిటీ చైర్మన్ రిజర్వ్ స్థానాలు, పదుల సంఖ్యలో జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వ్ స్థానాలు, వందల సంఖ్యలో ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ రిజర్వ్ స్థానాలు, వేల సంఖ్యలో వార్డ్ మెంబర్ రిజర్వ్ స్థానాలు కోల్పోయారు.

**పంచాయతీరాజ్ ప్రస్తుత చట్ట ప్రకారం ఎన్నికలు జరిపితే!**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్ట ప్రకారం కుల గణన పూర్తిచేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపింది. పార్లమెంటు ఈ బిల్లులను ఆమోదించి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చినట్లయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవి. కానీ కులగణన డిమాండ్ దేశవ్యాప్తంగా ఎక్కువ అవుతుండటంతో జనగణనలో కులగణన చేపడతామని కేంద్రం ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర శాసనసభ పంపిన బిల్లును అంగీకరించడం దాదాపు అసాధ్యమేనని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

కేంద్రం ఆ బిల్లులను ఆమోదించక పోవడంఅదే సమయంలో స్థానిక సంస్థల కాలం పూర్తయి చాలాకాలం కావస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు ప్రస్తుత చట్టం ప్రకారం పెట్టాలా? లేదా కొత్త చట్టాన్ని తీసుకు రావాలా? అనే సంశయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్‌తో ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు ఆయా పదవులు నష్టపోవాల్సి వస్తుంది.

**రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే!**

అందుకే కులగణన చేసిన ఘనత గల రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ప్రస్తుత పద్ధతి ప్రకారం ఎన్నికలకు వెళ్లరాదు. శాసనసభ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి పార్లమెంటుకు పంపింది కాబట్టి 42% బీసీ రిజర్వేషన్లతో కూడిన ఆర్డినెన్స్ జారీచేసి ఎన్నికలు నిర్వహిస్తే అటు బీసీలకు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రయోజనం చేకూరుతుంది. ఎవరైనా కోర్టుకు వెళ్లినా రాజ్యాంగ బద్ధంగా ప్రక్రియ నిర్వహించారు కోర్టులు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించవచ్చు. ఒకవేళ ఆమోదించకపోయినా అది ప్రజల ముందు ప్రశ్నగా నిలుస్తుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకపోవడానికి కారకులు ఎవరో ప్రజలే నిర్ణయించుకుంటారు. ప్రజా క్షేత్రంలో వారికి తగిన గుణపాఠం నేర్పుతారు. ఏదేమైనా చాలా కాలంగా ఉన్న జనగణనలో కులగణన డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం అంగీకరించినప్పటికీ క్రెడిట్ అంతా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తే ఆ క్రెడిట్ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ఒకవేళ 42% బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే చిత్తశుద్ధి గల రాజకీయ పార్టీలు బీసీలకు 42 శాతం స్థానాలు కేటాయించాలి. లేదంటే బీసీ సమాజం ముందు ఆయా పార్టీలు దోషులుగా నిలబడాల్సి వస్తుందని చర్చించుకొంటున్నారు.

# మందుబాబులు తస్మాత్ జాగ్రత్త..!

**మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షలు జరిమానాలు తప్పవు..**

**డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 31మందికి జైలు శిక్ష, 46 మందికి జరిమానాలు.**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా గత 10 రోజుల్లో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 46 మందికి జరిమానాలు మరియు 31 మందికి జైలు శిక్షలతో పాటుగా జరిమానాలు కోర్టు విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత వ్యవహరించాలని,జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల,కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడితే జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగిందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడి జైలు శిక్షలు బారిన పడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని ట్రాఫిక్ రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**జైలు శిక్ష పడిన వారి వివరాలు..**

1.ఇద్దరు వ్యక్తులకు 10 రోజుల జైలు మరియు 2000 రూపాయల జరిమానా.
2.ఒక్కరికి 03 రోజుల జైలు శిక్ష 2000 రూపాయల జరిమానా.
3.ఒక్కరికి 07 రోజుల జైలు శిక్ష,2000 రూపాయల జరిమానా.
4.ఒక్కరికి 05 రోజుల జైలు శిక్ష,2000 రూపాయల జరిమానా.




5.15 మందికి 02 రోజులు జైలు శిక్ష,2000 రూపాయల జరిమానా.
6.11 మందికి 04 రోజుల జైలు శిక్ష,2000 రూపాయల జరిమాన.

ఈ విధంగా ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

# హన్మజీపేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు వికాసిత్ క్రుషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ మండలం హన్మజీపేట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల మరియు కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట రైతు వేదిక నందు శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వికాసిత్ క్రుషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం పచ్చి రొట్ట పశువుల ఎరువు వాడకం బిందు సేద్యం రశీదులను ఎలా భద్రపరుకోవాలి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో లో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది.

దీనిలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హనుమాజీపేట గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. అరుణ్ బాబు, డా.పి.మాధవి, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా.శ్రుతి, కెవికె నుండి డా.మహేష్ శాస్త్రవేత్త గారు ప్రభాకర్ శాస్త్రవేత్త ఫిషరీస్ శాస్త్రవేత్త మండల వ్యవసాయ అధికారి వినీత, హనుమాజీపేట ఉన్నత పాఠశాల హెచ్. ఏమ్ శ్రీకాంత్ రావు సెస్ డైరెక్టర్ దేవరాజం ఫజులోద్దిన్ ఏఈవో ఏఎంసీ డైరెక్టర్ శంకరయ్య వ్యవసాయ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు సిద్ధార్థ్ రెడ్డి ప్రజ్ఞ రైతులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం

**ముఖ్య అతిదిగా అంతర్గాం తహశీల్దార్ తూమ్ రవీందర్**



పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 6

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ముర్మూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట-2025 కార్యక్రమములో భాగంగా యుపిఎస్ ముర్మూర్ పాఠశాలలో గ్రామ సభ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే .బాలశౌరెడ్డి అధ్యక్షతన జరిగిన.ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా అంతర్గాం మండల తహశీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వము పాఠశాలలకు కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకంటూ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని, అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను యుపిఎస్ ముర్మూర్ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం బడిబాట -2025 ప్రతిజ్ఞ సభలో హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరు ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో పాల్గొన్న అందరూ బడిబాట నినాదాలు చేస్తూ గ్రామములో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ముర్మూర్ గ్రామ ప్రత్యేక అధికారిగా అంతర్గాం మండల తహశీల్దార్ తూము రవీందర్, ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి, అంగన్ వాడి ఉపాధ్యాయురాలు విమలమ్మా, గ్రామ ప్రజలు అధిక సంఖలో పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ నిర్వహణ

**ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు. పశ్య పద్మ హాజరైనారు. అదేవిధంగా దేశంలో సామ్రాజ్యవాద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాన్ని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని భారత దేశానికి ట్రంపు ప్రధానిగా పనిచేస్తున్నారని అమాయకులైనటువంటి నిరుపేద ప్రజలపై తుపాకుల రాజ్యం కొనసాగుతుందని మావోయిజం కమ్యూనిజం లేని నిజం మార్క్సిజన్ అంతరించిందని అనడం సరైనది కాదని మావోయిజం లేని నిజం మార్క్సిజం ఎప్పటికీ అంతరించదని ఇప్పటికీ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ముందుకు నడుస్తుందని పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఇప్పటికైనా కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఉన్న పార్టీలు స్పందించి పార్టీతో చర్చలు జరపాలని ఈ సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కారం అవుతుందని కానీ నరేంద్ర మోడీ అమిత్ షా అమెరికా సామ్రాజ్యవాద విధానాలను కొనసాగిస్తున్నారని ఒక దిక్కు బిజెపి ఆర్ఎస్ఎస్ దేశంలో వసున్మాదం ప్రచారం తగ్గడం వల్ల ప్రజల చూపులు మార్చడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లాంటి మత సంస్థలు హిందూ ముస్లిం క్రైస్తవులు మధ్య మత సమస్యలు తీసుకువచ్చి దేశంలో నిత్యావసర వస్తువులు పెరుగుతున్న యువతకు గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ప్రతి వ్యక్తి అకౌంట్లో 14, 15 లక్షలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కోట్ల లక్షల రూపాయల సంపదలను దేశం నుండి 14 మంది మార్వాడి గుజరాత్ బిజెపి నాయకులు దేశం విడిచి పారిపోయారని వారిని ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వము పట్టుకోలేదని అదేవిధంగా జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదులు దాడి చేస్తే ఉగ్రవాదాన్ని నిర్ణయిస్తానని ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేదని వారిపై దాడి చేయకుండా అమాయకులైన మావోయిస్టు పార్టీ పైన ప్రాణాలతో పట్టుకొని చంపడం జరుగుతుందని రాజ్యాంగబద్ధంగా ఈ హక్కు బిజెపి ప్రభుత్వానికి ఎవరిచ్చారు అని ఆమె అన్నారు. ఇప్పటికైనా దేశంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించకుండా యువత




సమస్యలు ప్రజల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే భవిష్యత్తులో జరగబోయే ఆందోళనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ సిపిఐ జిల్లా నాయకురాలు రాజమణి జిల్లా నాయకులు శంకర్ దేవయ్య ఈశ్వర్ మల్లేష్ హనుమాన్లు ప్రవీణ్ నరేష్ శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గోమాతల చెంతన విష్ణు సహస్రనామ పఠనం అభినందనీయం

**సభ్యులకు మేయర్ చేతుల మీదుగా ఐడీ కార్డులు పంపిణీ.**

**గోవులకు గోగ్రాసం అందచేసిన మేయర్ సుధారాణి.**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఏకాదశి పర్వదినాన గోశాలలో గోమాతల చెంతన విష్ణు సహస్రనామ స్తోత్రం పఠించడం అభినందనీయమని వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ప్రారంభించి ప్రతీ ఏకాదశికి గిర్మాజిపేటలోని గోవిందాద్రి గోశాలలో విష్ణుసహస్ర నామం పఠనం చేస్తున్న గ్రూపు సభ్యులకు ఐడెంటిటీ కార్డులు నగర మేయర్ సుధారాణి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మేయర్ గోశాలలోని గోవులకు పచ్చి గ్రాసం, దాణా అందచేశారు. అనంతరం మేయర్ సుధారాణి మాట్లాడుతూ భగవంతుడిని భక్తుడికి దగ్గర చేసే ఏకైక మార్గం విష్ణు సహస్రనామ స్తోత్రం పఠించడం అనే సూక్తిని నమ్ముతూ సభ్యులు ఆధ్యాత్మిక వాతావరణంలో గోమాతల చెంతన గడపడం ముదావహమన్నారు. స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యుల గుర్తింపు కోసం సుమారు 100 మందికి ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేసిన నిర్వాహకులను మేయర్ అభినందించారు. చివరగా మేయర్ సుధారాణిని విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వరయోగుల లక్ష్మణస్వామి, పరాశరం శ్రీనివాసాచార్య, శివరామకృష్ణ, నిర్వాహకుడు గర్నెపెల్లి సుధాకర్, సభ్యులు దివ్వెల పూర్ణ, ఆకుల రజనీ ప్రవీణ్, ఎ.రవీందర్, బుచ్చన్న, జి.ప్రవీణ్, హరి, సంతోష్, నర్సయ్య, వెంకన్న, రామేశ్వర్, ప్రకాష్, సురేష్, శంకర్, జి.మాధవి, శార్వాణి, లక్ష్మీ, లావణ్య, రాధిక పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## బీరప్ప గుడి భూమి పూజ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన

**పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

ధర్మసాగర్ మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచరణల మధ్య దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చెసి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలు గ్రామస్తులందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 79 మంది హోంగార్డులకు కౌన్సిలింగ్ ద్వారా పారదర్శక బదిలీలు

**ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి**

**జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కామారెడ్డి జిల్లాలో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఒకే పోలీస్ స్టేషన్ లేదా వివిధ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు బదిలీలు చేయడం జరిగింది. సంబంధిత హోంగార్డుల విల్లింగ్ స్టేషన్లు మరియు వారి సీనియారిటీని, ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, కౌన్సిలింగ్ పద్ధతిలో పారదర్శకంగా బదిలీలు నిర్వహించినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హోంగార్డులు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్‌లలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధత, నిజాయితీ ఉండాలని స్పష్టం చేశారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా, స్వయంగా ఆఫీసులో వచ్చి తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒక్కరి తప్పు మొత్తం శాఖపై ప్రభావం చూపుతుందని గుర్తు చేశారు. అందువల్ల హోంగార్డులు జాగ్రత్తగా, నీతి మరియు నిజాయితీతో విధులు నిర్వహించి, ప్రజలకు మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు. హోంగార్డులను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్ వంటి విభాగాల్లో నియమించామని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. తమ కొత్త నియామక ప్రాంతాల్లో హోంగార్డులు మరింత నిబద్ధతతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ తిరుపయ్య, ఆర్ఐలు నవీన్ కుమార్, కృష్ణ మరియు హోంగార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, నగర మేయర్ గుండు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.



సుధారాణి వరంగల్ నగర పరిధి లోని 22 వ డివిజన్ పరిధి లోని పోచమ్మైదాన్ వద్ద ఎంపీ లాడ్స్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ఎస్ సి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు,12 వ డివిజన్ లోని తుమ్మలకుంటలో బల్దియా సాధారణ నిధులు రూ. 45.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులను చేపట్టడానికి దేశాయిపేటలో బల్దియా సాధారణ నిధులు రు.30 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న పెరుక సంఘం కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులతో పాటు 42 వ డివిజన్ లెనిన్ నగర్ రంగశాయి పేట ప్రాంతం లో బల్దియా సాధారణ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, 38 వ డివిజన్ శాంతి నగర్ లో బల్దియా సాధారణ నిధులు రూ.17.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్డు నిర్మాణ పనులకు మాజీ శాసన మండలి సభ్యులు కొండా మురళితో కలిసి శంకుస్థాపనలు నిర్వహించిన నగర మేయర్ గుండు సుధారాణి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, కావేటి కవిత సురేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## 18,19,20,21 బిజెపి సంస్థాగత మండల కార్యవర్గ సమావేశం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శుక్రవారం ఎల్బీ నగర్ లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందనీ ఈ సమావేశానికి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కుసుమ సతీష్ పాల్గొని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పాలనలో ప్రవేశపెట్టిన ప్రజా రంజక సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి పార్టీ పట్ల వారిని ఆకర్షితులై చేసి పార్టీ బలో పతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ గారు మాట్లాడుతూ పార్టీ నీ బూత్ స్థాయి లో పటిష్ట పరిచి నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండి రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో 4 డివిజన్లో బీజేపీ జెండా ఎగురవేయాలని అని అన్నారు. ఈ సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయి నరేంద్రమోదీ కీ ధన్యవాదాలు తెలిపారు. మండల ఉపాధ్యక్షులు మామిడాల సతీష్ గారు తీర్మానం ప్రవేశపెట్టి ఇట్టి తీర్మానాన్ని మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది .గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కుంటుపడి సమస్యలు శాంతి భద్రతల అంశాల పై 18,19,20,21 డివిజన్ లో సమస్యలు,స్మశానవాటికలు అభివృద్ధి,విధి దీపాలు నిత్యం వెలుగుతూ,బాక్స్ డ్రైన్ ల నిర్మాణం,వడ్డేపల్లి చెరువు బాండ్ గా అభివృద్ధి పరుచుట కబ్జాలకు గురువుతున్నాయి,పార్క్ కబ్జాల పై,యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి విధ్వంసం లా అండ్ ఆర్డర్ విఫలం పై సమస్యల పై సిద్దోజు శ్రీనివాస్,కందుకూరి శ్రీనివాస్,కోట సతీష్,గబ్బెట ప్రవీణ్ సమస్యల పై తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది సమస్యల పై ప్రజల మద్దతు కూడగట్టి కొని కాశిబుగ్గ మండలం పోరాటం చేస్తుంది అని అన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి,పైర్ద ఆనంద్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్ జిల్లా కార్యశాల కో కన్వీనర్ ముంద్రతి వెంకటేశ్వర్లు 0%దీజ% రాష్ట కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ,జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కోట సతీష్,మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు రాకేష్, సోలేటి రాఘవాచారి,ఉపాధ్యక్షులు మామిడాల సతీష్,పైర్ద సాజన్,శివరాత్రి నాగరాజు,కార్యదర్శులు గబ్బెట్ ప్రవీణ్, గద్దె బిక్షపతి, సభ్యులు పులి రాజు, క్రాంతి రాకేష్, అఖిల్, అజయ్ గుగ్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగు మందులు విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రెండు వేర్వేరు సంఘటనల్లో అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ పరకాల, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ రెండు ముఠాల నుండి పోలీసులు సుమారు 63లక్షల 62వేల రూపాయల విలువ గల నకిలీ, కాలం తీరిన పురుగు మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు, 8వందల లీటర్ల గడ్డి మందుతో పాటు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసమయిన సామగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1) జయదీప్ గౌతమ్, వయసు 33, మేడ్చల్ మల్కాజిగిరి, 2) ముద్దంగుల ఆదిత్య ,వయసు 32, మోహిదీపట్నం హైదరాబాద్, 3) మాచబోయిన తిరుపతి, వయసు 35, నాగారం గ్రామం పరకాల మండలం. 4) అన్నం కుమారస్వామి ఇవయసు 42, పాపయ్యపల్లి చేల్పూర్ గ్రామం ములుగు ఘన్‌పూర్ మండలం. 5.బెరి రెడ్డి మర్రి రెడ్డి, వయస్సు 42, ఎల్కతుర్తి హవేలీ,గీసుగొండ మండలం, వరంగల్ జిల్లా, 6.తుమ్మ గుండ్ల సందీప్ రెడ్డి, వయస్సు 37, సంగారెడ్డి జిల్లా, 7.తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్, వయస్సు 36, సంగారెడ్డి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పరకాల పోలీసులు వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి ప్రధాన నిందితుడు నాగారం చెందిన మాబొయిన తిరుపతి ఇంటిపై పోలీసులు దాడి చేసి నకిలీ, కాలం తీరిన పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమచారంతో పోలీసులు హైదరాబాద్‌లో మోహిదీపట్నం ప్రాంతంలో నకిలీ పురుగు మందులు తయారు చేస్తున్న గొదాంపై దాడి చేసి పోలీసులు సుమారు 57లక్షల 44వేల రూపాయల నకిలీ,కాలం తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జయదీప్ గౌతం, ఆదిత్య,కుమార స్వామిలను పోలీసులు అరెస్టు చేసారు.

మరో సంఘటనలో పోలీసులకు అందిన సమాచారంతో గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కతుర్తి హవేలీ ప్రాంతంలో బెరి రెడ్డి మర్రి రెడ్డి ఇంటిపై దాడి చేసి ఒక కిలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం సంగారెడ్డి జిల్లా చింతల చేరువు గ్రామానికి చెందిన తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్ ఇండ్ల సుమారు 6లక్షల 18వేల రూపాయల విలువ గల 166 కిలోల నకిలీ విత్తనాలతో పాటు 8వందల లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, పరకాల, మామూనూర్ ఏసిపి వెంకటేష్‌లు సతీష్ బాబు, ఇన్స్‌స్పెక్టర్లు బాబులాల్, సార్లరాజు,రంజిత్, పరకాల ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు, టాస్క్‌ఫోర్స్,పరకాల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## నిజాయితీగా సేవాలందించాలి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిజాయితీ ప్రజలకు సేవాలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రాయపర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్. ఐగా నేడు భాధ్యతలు చేపట్టిన యం. రాజేందర్ శుక్రవారం పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని సీపీ నూతన ఎస్. ఐ కి తెలిపారు.

## మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే కలసి**

**ప్రారంభించిన మేయర్**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియాలోని ఇండోర్ స్టేడియంలో 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా జిడబ్ల్యుఎంసి, మెడి కవర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పారిశుద్ధ్య, మెప్మా సిబ్బందికి ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే తో కలసి మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు కార్యక్రమాల అమలు చేయాలని ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో పట్టణ స్థానిక సంస్థల్లో జూన్ రెండవ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఎలాంటి విపత్తులను ఎదుర్కొనే విధంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ ను నిర్మించే దిశగా చేస్తున్న కృషి లో ప్రతిరోజు ‘ఒక చర్చ ఒక మార్పు’ అనే నినాదంతో ముందుకెళుతున్నామన్నారు. బల్దియాలో మౌలిక సదుపాయాలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి ప్రజలే ముందు అనే నినాదంతో స్థిరమైన పట్టణాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మేయర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ వంద రోజుల కార్యక్రమాల భాగంగా ఈరోజు పారిశుద్ధ్య, మెప్మా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మెడికవర్ ఆసుపత్రి సహకారంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ లో డయాబెటిక్ ఆర్తో కార్డియో జనరల్ ఆరోగ్య చెకప్ లతోపాటు దానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ స్వయంగా డాక్టర్ అయిన కమిషనర్ మేయర్ కు ఆరోగ్య పరీక్షలు చేశారు. కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని పారిశుద్ధ్య కార్మికులు మెప్మా సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరాభివృద్ధిలో నగర ప్రజలు భాగస్వాములై

తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ డైరెక్టర్ వినోద్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, కమిషనర్ అదనపు కమిషనర్ జోన, డాక్టర్ రాజిరెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఆర్టికల్చర్ ఆఫీసర్లు రమేష్, లక్ష్మారెడ్డి,బిడాక్టర్లు సూపర్వైజర్లు, బల్దియా సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘానికి పూర్తి సహకారం అందిస్తా

**వరంగల్ జిల్లా నూతన వెలమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వరరావు**

స్టాఫ్ రిపోర్టర్ వరంగల్.

ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా నడిపెల్లి వెంకటేశ్వరరావు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా నాయుడు పెట్రోల్ పంపు నుండి శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు,ప్రహ్లాద రావు సన్మానం చేసి నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కి అతని యొక్క కార్యవర్గ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాష్ రావు మాట్లాడుతూ సభ్యత్వాలు ఎక్కువ మొత్తంలో సేకరించాలని వెలమ సంక్షేమ సంఘానికి ఫంక్షన్ హాల్ లైబ్రరీ ని స్థాపించాలని కోరారు. ఈ విషయంపై వెంకటేశ్వరరావు సానుకూలంగా స్పందించారు.